### బదిలీల కోసం కొత్త ఎమ్మెల్యే చుట్టూ

# ఉద్యోగుల ప్రదక్షిణలు



**కర్నూలు, సూర్యప్రతినిధి :** రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించడంతో ప్రభుత్వ ఉద్యోగులు కోలాహలం, ఆనందోత్సవాలు వెల్లువెత్తుతున్నాయి. గత ఐదేళ్లలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రభుత్వ ఉద్యోగులు ఊపిరిపీల్చుకొని గతంలో రావాల్సిన బకాయిలను, ఐదేళ్లుగా అమలు కాక నిలిచిపోయిన పేరివిజన్‌ను కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేస్తారని వారు గంపెడు ఆశతో ఉన్నారు. ఇదే సమయంలో ఎన్నికల్లో విజయం సాధించిన ఎమ్మెల్యేలను అభినందిస్తూ ఆయా నియోజకవర్గాల్లో తమ స్థానాన్ని పరిశీలించాల్సిందిగా కోరుతూ విజ్ఞప్తులను సమర్పించుకుంటున్నారు. మిగతా 2లో

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
మంగళవారం | 11 | జూన్ 2024
పేజీలు 8

### కర్నూలులో హైకోర్టు బెంచికి

# మోక్షం లభించేనా..?

- అభివృద్ధి వికేంద్రీకరణ సాధ్యమేనా..?
- ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రం పై ఆశలు



**కర్నూలు, సూర్యప్రతినిధి:** రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో మూడు రాజధాను అంశానికి తెర పడింది. సుమారు నాలుగేళ్లపాటు గత ప్రభుత్వం కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేస్తామంటూ కాలం గడిపారు. హైకోర్టు కోసం కనీసం స్థల సేకరణ కూడా పూర్తి చేయకుండా చివరకు ఎన్నికల సమయంలో కూడా హైకోర్టు వస్తుందంటూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారు. అయితే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి ఓటమి ఎదురు కావడంతో ఇప్పుడు హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై చర్చ ప్రారంభమైంది. 2019 ఎన్నికలకు ముందు నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడమే కాకుండా ఆ మేరకు అసెంబ్లీలో తీర్మానం కూడా చేశారు. ఆ తీర్మానం శాసనమండలికి వెళ్లకముందే ఎన్నికల షెడ్యూల్ వెలువడటంతో అది కాస్త అటకెక్కింది. తర్వాత జరిగిన ఎన్నికల్లో వైసీపీ ఘనవిజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కొద్దిరోజులకే అమరావతి రాజధానిని కాదని విశాఖ పట్నం రాజధానిగా అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం ప్రకటించి న్యాయ రాజధానిగా కర్నూలును, శాసన రాజధానిగా అమరావతిని ఏర్పాటు చేస్తామని పేర్కొంటూ అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించారు. ఆ తర్వాత ఆ తీర్మానం శాసనమండలికి వెళ్లకముందే హైకోర్టులో మూడు రాజధానుల అంశంపై అనేక కేసులు నమోదయ్యాయి. అంతేకాకుండా నాడు శాసనమండలిలో ప్రతిపక్ష తెలుగుదేశం మిగతా 2లో

### తుంగభద్ర డ్యామ్‌లోకి

# చేరుతున్న వరదనీరు



తుంగభద్ర డ్యామ్ (ఫైల్‌ఫోటో)

- ఊపిరి పీల్చుకుంటున్న డ్యామ్ అధికారులు
- ఈ ఏడాది కనిష్ఠ స్థాయికి టి.బి.డ్యామ్ నీరు
- ఈ ఏడాదిలో నిలిచిన ఎల్ఎల్‌సి ఆధునీకరణ పనులు
- గతంలో చేసిన పనులకు బిల్లులు చెల్లించని ఏపి ప్రభుత్వం
- లబోదిబోమంటున్న ఎల్ఎల్‌సి కాంట్రాక్టర్లు
- డ్యామ్ పూర్తి స్థాయి నీటినిల్వ 105.788 టిఎంసిలు
- ప్రస్తుతం నీటినిల్వ 4.581 టిఎంసిలు
- గత ఏడాది నీటినిల్వ 5.013 టిఎంసిలు

**ఆలూరు,మేజర్ న్యూస్‌:** ఏపి,కర్నాటక ఉమ్మడి జీవనాడి అయిన తుంగభద్ర నదిపై కర్నాటక రాష్ట్రం హొస్పేట్ వద్ద నిర్మించిన తుంగభద్ర డ్యామ్‌కు వరదనీరు కొద్దికొద్దిగా చేరుతుండడంతో టి.బి డ్యామ్ అధికారులు ఊపిరి పీల్చుకుంటున్నారు. కర్నాటక రాష్ట్రంలోని డ్యామ్ ఎగువన ఉన్న ఆరావళి పర్వతాలు, శృంగేరి, శివమొగ్గ, చిత్రదుర్గ తదితర ప్రాంతాల్లో నైరుతి రుతుపవనాల ప్రభావంతో వర్షాలు బాగా కురియడంతో వరదనీరు తుంగభద్ర డ్యామ్‌కు చేరుతుంది. టి.బి. డ్యామ్ పైనున్న కర్నాటకలోని తుంగ, భద్రావతి డ్యామ్‌లు మిగతా 2లో

# ప్రజలకు బస్సులను ఏర్పాటు చేయాలి

- జిల్లా కలెక్టర్ జి.సృజన



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఈ నెల 12వతేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా ప్రమాణ స్వీకారానికి వెళ్లదలచిన ప్రజలకు నియోజకవర్గానికి నాలుగు బస్సులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ జి.సృజన సంబంధితాధికారులను ఆదేశించారు. సోమవారం ఈ అంశంపై జిల్లా కలెక్టర్ సంబంధితాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గానికి నాలుగు బస్సులు 11వతేదీ సాయంత్రం 6.30గంటలకు బయలుదేరి 12వతేదీ ఉదయం ముఖ్యమంత్రి ప్రమాణస్వీకార స్థలికి చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బస్సుకు 50మంది చొప్పున 200మంది ప్రజల వివరాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కో-ఆర్డినేట్ మిగతా 2లో

### గాజులదిన్నె ప్రాజెక్టుకులో

# 1.5 టీఎంసీల నీరు చేరిక



ప్రాజెక్టుకు వచ్చి చేరిన వరద నీరు

- ఒక్క రోజులో జీడీపీలో చేరిన 1400 క్యూసెక్కుల వరద నీరు
- 4.5 టీఎంసీలు దాటితేనే ఇబ్బంది

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** గాజులదిన్నె ప్రాజెక్టుకు ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా రోజు రోజుకు వరద నీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతాలైన మద్దికేర, తుగ్గలి, పత్తికొండ, ఆస్పరి, తదితర ప్రాంతాలలో శని, ఆదివారాలలో వర్షంకురిసిన కారణంగా ప్రాజెక్టులో సోమవారం 1.5 టీఎంసీల నీరు ఉన్నట్లు అధికారులు తెలుపుతున్నారు. గత రెండు రోజుల క్రితం 0.7 టీఎంసీలు ఉన్న నీరు ఒక్క రోజులోనే 1.5 టీఎంసీలకు చేరింది. మిగతా 2లో

సూర్య



# కర్నూలులో హైకోర్టు బెంచికి మోక్షం లభించేనా..?

(మొదటి పేజి తరువాయి)

పార్టీకి మెజార్టీ ఉండటంతో తీర్మానాన్ని నిపుణుల కమిటీకి పంపిస్తూ నాటి శాసనమండలి చైర్మన్ నిర్ణయం తీసుకున్నారు. ఆ తర్వాత మూడు రాజధానుల అంశంపై అనేక వివాదాలు చెలరేగి కాలయాపనతో ప్రజల్లో చర్చకు మాత్రమే పరిమితమైంది. వైసీపీకి శాసనమండలిలో మెజార్టీ వచ్చిన తర్వాత కూడా ఆ తీర్మానాన్ని ఆమోదించుకునే ప్రయత్నం చేయకపోవడం గమనార్హం. కేవలం విశాఖపట్నంలో కేవలం కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారే కానీ కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు చర్యలు తీసుకోకపోవడం ప్రజలు గమనించారు. మూడు రాజధానుల అంశం వివాదాలకే పరిమితై కాలం గడిచిపోయి తిరిగి ఎన్నికలు రానే వచ్చాయి. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అప్రతిహత ఆధిక్యతతో మరోమారు ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధమైంది. దీంతో తెలుగుదేశం ప్రభుత్వం కర్నూలులో హైకోర్టు బెంచ్ వేస్తుందా అన్న చర్చ ప్రారంభమైంది. మూడు రాజధానుల అంశం సందర్భంగా అనేకమార్లు చంద్రబాబునాయుడు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. దాంతో ఈ హామీని ఆయన నెరువేరుస్తారన్న నమ్మకం ప్రజల్లో ఉంది. అంతేకాకుండా గతంలో ఓర్వకల్లు ప్రాంతంలో 30వేల ఎకరాల్లో పారిశ్రామిక అభివృద్ధి చేపడతామని చెప్పిన చంద్రబాబు ఆ మేరకు కొన్ని పరిశ్రమలను తీసుకరాగలిగారు. తాజాగా కొత్త ప్రభుత్వంలో గతంలో నిలిచిపోయిన ఒప్పందాలను తిరిగి తెరపైకి తీసుకవచ్చి ఆయా కంపెనీల యాజమాన్యాలతో చర్చించి కొత్త పరిశ్రమల ఏర్పాటుకు ఆయన చర్యలు తీసుకుంటారన్న అభిప్రాయం ప్రజల్లో ఉంది. నందికొట్కూరు సమీపంలోని తంగడెంచలో సీడ్ హబ్ కూడా ప్రారంభించాలని వారు కోరుతున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటుతో పాత హామీలు నెరవేర్చాలని అలాగే కొత్తగా జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించి అభివృద్ధి వికేంద్రీకరణ చేపట్టాలని ప్రజలు కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# బదిలీల కోసం కొత్త ఎమ్మెల్యే చుట్టూ ఉద్యోగుల ప్రదక్షిణలు

(మొదటి పేజి తరువాయి)

ఎన్నికల షెడ్యూల్‌కు కొద్దిరోజుల ముందు జిల్లాలోని అనేకమంది అధికారులను ఇతర జిల్లాలకు బదిలీ చేస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశాలతో జిల్లాలో గతంలో పనిచేసిన అధికారులు ఇతర జిల్లాల్లో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటై తిరిగి ఉద్యోగులను యధా స్థానాలకు పంపిస్తే తాము కోరుకున్న ప్రాంతానికి వెళ్లేందుకు ఉద్యోగులు తమకు పరిచయం ఉన్న తెలుగుదేశం, బీజేపీ, జనసేన నాయకుల సహకారంతో కొత్త ఎమ్మెల్యేలను కలుస్తున్నారు. ప్రధానంగా ఎంపీడీవో స్థాయి నుంచి జిల్లా కలెక్టర్ వరకు అలాగే ఎస్ఐ స్థాయి నుంచి ఎస్పీ స్థాయి వరకు జిల్లాలో పనిచేసేందుకు తాము కోరుకున్న చోట విధులు నిర్వహించేందుకు వారు ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దతు కూడగట్టుకుంటున్నారు. ఇతర జిల్లాల్లో విధులు నిర్వహిస్తూ కర్నూలు జిల్లాలో తాము కోరుకున్న చోటును దక్కించుకోవడం కోసం సెలవు పెట్టి మరి ఎమ్మెల్యేను కలవడానికి వస్తున్నారు. కర్నూలు ఆర్డీవో, డీఎస్పీ, తహసీల్దార్, ఎంపీడీవో ఉద్యోగాల స్థానాలకు భారీ పోటీ నెలకొని ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అలాగే కర్నూలు సమీపంలోని కల్లూరు తహసీల్దార్, ఎంపీడీవో, కర్నూలు రూరల్ పోలీసుస్టేషన్‌కు సీఐ, ఎస్ఐలుగా వచ్చేందుకు ఉత్సాహం చూపుతూ ఆయా నియోజకవర్గ నాయకులు, ఎమ్మెల్యేలను ప్రసన్నం చేసుకునే పనిలో పలువురు ఉద్యోగులు బిజీ బిజీగా గడుపుతున్నారు. అయితే ఎవరికి ఏ స్థానం దక్కుతోందనన్న ఆసక్తి అందరిలోనూ ఉంది.

# ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు

**డోన్, మేజర్‌న్యూస్:** నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 64వ జన్మదిన వేడుకలను సోమవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బాలకృష్ణ అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి బాలయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ అనంతరం వారు మాట్లాడుతూ సినీ రంగంలో విజయాలతో దూసుకుపోతూ అటు రాజకీయంలో హిందూపురం ఎమ్మెల్యేగా మూడవసారి హ్యాట్రిక్ విజయాన్ని అందుకొని నందమూరి వారసుడు బాలయ్యకే దక్కిందని కొనియాడారు. సినీ పరిశ్రమలో వరుస విజయాలతో లెజెండ్, అఖండ, వీరసింహారెడ్డి హ్యాట్రిక్ విజయాలను తన సొంతం చేసుకున్న మా అభిమాన నటుడు బాలయ్య మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు పెద్దకేశవయ్యగౌడ్, వలసల రామకృష్ణ, శేషిరెడ్డి, మర్రి రమణ, వెంకటనాయునిపల్లె శీను, వడ్డె మహరాజ్, మర్రి చక్రపాణి, ఎస్టి హరున్, ఆర్ఎంపి మహమ్మద్‌రఫీ, ఉంగరానిగుండ్ల రాముడు, ఆలీభాష, హుస్సేన్‌పీరా, నగేష్, బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.



కేకును కట్ చేస్తున్న బాలకృష్ణ అభిమానులు, టిడిపి నాయకులు

# ప్రజలకు బస్సులను ఏర్పాటు చేయాలి

(మొదటి పేజి తరువాయి)

చేసుకొని తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలో ఏ పాయింట్ వద్ద బస్సులను ఏర్పాటు చేస్తారనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. అదే విధంగా బస్సులో వెళ్లే ప్రజలకు పాసులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. టెలీ కాన్ఫరెన్స్‌లో డీఆర్‌వో మధుసూదన్‌రావు, జడ్పీ సీఈవో నారసరెడ్డి పాల్గొన్నారు.

## గాజులదిన్నె ప్రాజెక్టుకులో 1.5 టీఎంసీల నీరు చేరిక

(మొదటి పేజి తరువాయి)

1400 క్యూసెక్కుల నీరు ఒక్క రాత్రికే వచ్చి చేరినట్లు అధికారులు తెలుపుతున్నారు. ఇలాగే వరదనీరు వచ్చి చేరితే ప్రాజెక్టుకు ఇబ్బంది కలుగుతుంది. వరద నీరు అధికంగా వచ్చి చేరితే క్రస్టుగేట్లు ఎత్తి నీరు హంద్రీకి వదాలాల్సి వస్తే క్రస్టు గేట్లు ఎత్తేందకు ఇబ్బందిగా మారుతుంది. మర్మత్తుల పేరిట వాటిని మద్యలోనే కాంట్రాక్టర్ వదిలివేశారు. దీంతో తీవ్ర ఇబ్బందిగా మారనుంది. ఇప్పటికైన అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సి ఉందని ప్రాజెక్టు దిగువ గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ప్రాజెక్టు నీటి నిలువ సామర్థ్యం 4.5 టీఎంసీలు మాత్రమే అంతకు మించి వరద నీరు వచ్చి చేరితే ఇబ్బందిగా మారుత ఉంది. గత రెండు రోజుల క్రితం నీరు లేక వెలవెల బోయిన ప్రాజెక్టు సోమవారం ఉదయం వరదనీరు వచ్చి చేరడంతో నీటితో కళకళ లాడుతుంది. ప్రాజెక్ట్ కింద 25వేల ఎకరాలు సాగు భూమి ఉంది. గత రెండేళ్లుగా జూన్ చివరి నాటికి ప్రాజెక్టులో వరద నీరు వచ్చి సంవృద్ధిగా చేరేది. ఈ ప్రాజెక్టు కింద డోన్, పత్తికొండ, క్రిష్ణగిరి తాగునీటి పథకాలకు నీరు సరపరా అవుతుంది. దాదాపు 140 గ్రామాలకు తాగునీరు అందిస్తుంది. ప్రాజెక్టులో వరద నీరు వచ్చి చేరితేనే ప్రాజెక్టు కింద ఆయకట్టు భూములు పంట సాగుతో కళకళలాడుతాంలు. వర్షం కోసం రైతులు ఆశాశం వైపు ఎదురు చూస్తున్నారు.

## కల్తీమాంసాన్ని విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు..

(సూర్య వార్తాకు స్పందన)



ఇన్చార్జి ఎంపిడిఓ జనార్ధన్

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :**

పెద్దకడుబూరు మండలంలో జోరుగా కల్తీ మాంసం విక్రయాలు అనే వార్తా ఇటీవల సూర్య దినపత్రికలో వచ్చిన వార్తకు స్పందించిన పెద్దకడుబూరు మండల (ఇ.ఒ.పి.ఆర్.డి) .ప్రస్తుతం ఇన్చార్జి ఎంపిడిఓ జనార్ధన్ సోమవారం మేజర్ న్యూస్ విలేకరితో మాట్లాడుతూ ,మటన్ షాపు యజమానులు కల్తీ మాంసాన్ని వినియోగ దారులకు అంటగడుతే అటు వంటి షాపు యాజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అంతేకాకుండా వారికి నోటీసులు కూడా జారీ చేస్తామని హెచ్చరించారు. అలాగే కల్తీ మాంసం గ్రామంలో దండోరా కూడా వేయడం జరుగుతుందన్నారు. అలాగునే రెండు మూడు రోజుల్లో గ్రామంలోని మటన్. చికెన్. షాపు యజమానులను ఒకచోట సమావేశం పరచి అనారోగ్యంతో ఉన్న గొర్రెల. మేకలు. పోటేలు. కోళ్లు మొదలగు జబ్బులుతో కుళ్ళిన మాంసాన్ని అమాయక ప్రజలకు అంటగట్టకుండా తగుజాగ్రతులు తీసుకొనేవిధంగ వారికి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మాంస విక్రయ షాపుల్లో మద్యం సేవించి వారిని షాపులో కూర్చో పెట్టి మటన్. చికెన్ ఫ్రైలు ఇవ్వడం వంటి వాటిని కూడా చేయకూడదని ఆయన షాపు యజమానులను హెచ్చరించారు. అలాగే మటన్. చికెన్ షాపులను పరిశుభ్రత పాటించాలని మటన్. చికెన్ వంటి వాటిపై ఈగలు. దుమ్ము. ధూళి పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మటన్ చికెన్ షాపుల యజమానులకు సూచించారు.

# తుంగభద్ర డ్యామ్‌లోకి చేరుతున్న వరదనీరు..

(మొదటి పేజి తరువాయి)

పూర్తిగా నిండిన తర్వాత కిందికి నీటిని వదులుతారు. అయితే హూస్పేట్,బళ్లారి,చిత్రదుర్గ జిల్లాలో కురిసిన వర్షాలకు వరదనీరు కొద్దికొద్దిగా డ్యామ్‌కు చేరుతుందని అధికారులు తెలిపారు. ఈ ఏడాది కనిష్ట స్థాయికి డ్యామ్‌లో నీరు చేరుకోవడంతో తాగడానికి నీరు ఇబ్బందిగా ఉండేదని ఇప్పటికే బెంగుళూరు లాంటి నగరాలలో ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నారు. అయితే ఇంకో నెల వర్షాలు రాకుంటే డ్యామ్‌లో నీరు అట్టడుగు స్థాయికి చేరేదని నిపుణులు తెలిపారు. నైరుతి రుతు పవ నాలు ఈసారి రాష్ట్రంలోకి వారం ముందుగా రావడం బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రుతు పవనాలు రాష్ట్రం మొత్తం పూర్తిగా చుట్టాయని అందువల్ల ఏపి,కర్నాటక ప్రాంతాల్లో వర్షాలు సంవృద్ధిగా కురుస్తున్నాయి. డ్యామ్ పూర్తి స్థాయి నీటిమట్టం 105.788 టిఎంసిలకు గాను ప్రస్తుతం 4.581 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ప్రస్థుతం కురుస్తున్న వర్షాలకు డ్యామ్‌లోకి నీరు చేరవచ్చని అధికారులు తెలిపారు.

**నిలిచిన ఎల్ఎల్‌సి అధునీకరణ పనులు.. :** ఈ ఏడాది ఎల్ఎల్‌సి కెనాల్ కు చేపట్టవలసిన ఆధునీకరణ పనులు నిలిచిపోయాయి. కరోనా తర్వాత 2022లో ప్రభుత్వం చాలా ఏళ్లుగా ఎల్ఎల్‌సికెనాల్‌కు చిన్నచిన్నమరమత్తు పనులు చేయడం వరదనీరు అధికంగా వస్తే కెనాల్‌లకు గండిపడి నీరు వృధాగా పోతుండడంతో అధికారులు దాదాపు 430 కోట్లతో దాదాపు నాలుగేళ్ల ప్రాజెక్టును ఎల్ ఎల్‌సి ఆధునీకరణ కోసం చేపట్టారు. ఇందులో కర్నాటక రాష్ట్రంలో కొంతబాగం పోను మిగిలిన బాగం ఏపి సరి హద్దు ప్రాంతమైన 115 కి.మీ నంబర్ నుండి 205 కి.మీ వరకు ఎల్ఎల్‌సి కెనాల్ ఆధునీకరణ పనులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే దీనికోసం 230 కోట్లను కేటాయించింది. గత వైసిపి ప్రభుత్వంలో కాంట్రాక్టర్లు చేసిన పనులకు గాను కేవలం 30 కోట్లు చెల్లించి మిగిలిన సొమ్ము బకాయి పడ్డారు. తదుపరి 2023 సంవత్సరం ఆధునీకరణ పనులకు కాంట్రాక్టర్లు ఎవ్వరూ ముందకు రాకపోవడంతో అధికారులు బలవంతంగా పనులు చేయించారు. అయినా ప్రభుత్వం ఇంతవరకు బిల్లులు చెల్లించకపోవడంతో ఈ ఏడాది ఎల్ఎల్‌సి కెనాల్ ఆధునీకరణ పనులు నిలిచిపోయాయి. ప్రతి ఏడాది వేసవిలో ఏప్రిల్ 20 వ తర్వాత కెనాల్‌కు నీటిని నిలిపివేయ డంతో కాంట్రాక్టర్లు మే మొదటి వారం నుండి జూలై చివరి వరకు పనులు పూర్తి చేయాలి. అయితే ఏడాది ఏ కాంట్రాక్టరు ముందుకు రాకపోవడంతో కెనాల్ ఆధునీకరణ పనులు నిలిచిపోవడం జరిగింది.



నీరు లేక ఎండిపోయిన ఎల్ఎల్ సి కెనాల్ (ఫైల్‌ఫోటో)



ఎల్ఎల్‌సి కెనాల్ ఆధునీకరణ పనులు జరగుతున్న దృశ్యం(ఫైల్‌ఫోటో)

**కాంట్రాక్లర్లకు బిల్లులు చెల్లించడంలో ప్రభుత్వం విఫలం.. :** గత రెండేళ్లుగా ఎల్ఎల్‌సి ఆధునీకరణ పనులు చేపడుతున్న కాంట్రాక్లర్లకు ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో చాలా మంది కాంట్రాక్లరు పీకల్లోతు మునిగిపోయారు. ఎల్ఎల్‌సి పనులు చేయడానికి ఒకప్పుడు పోటీపడే కాంట్రాక్టర్లు ఇప్పుడు సింగిల్ టెండర్ వేయడానికి కూడా ముందుకు రావడం లేదు. ఎందుకంటే పనులు ప్రారంభించిన వెంటనే పూర్తి చేయాలని అలా చేయకపోతే రైతులు ఇబ్బందులు గురి కావాల్సి వస్తుంది. అయితే ఎల్ఎల్‌సి ఆధునీకరణ పనులుకు వచ్చిన నిధులు కాస్త 121 హగరిబ్రిడ్జి పిల్లర్ మరమత్తులకు నెలరోజుల వ్యవధిలో 43 కోట్లు కేటాయించడంతో అంతకుముందు చేసిన పనులకు బిల్లులు రాక కాంట్రాక్టర్లు లబోదిబోమన్నారు. ఒకరిద్దరు కాంట్రాక్టర్లు రాజకీయ నాయకులతో పైరవీలు చేసి బిల్లులు తెచ్చుకున్నా మిగతా వారికి నష్టాలే మిగిల్చాయి. కావున ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం ఏపి,కర్నాటక రైతుల కల్పతరువు అయిన ఎల్ఎల్‌సి కెనాల్ ఆధునీకరణ పనులకు బిల్లులు చెల్లించి పనులు 205 కి.మీ వరకు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

APPSC Group -1 Prelims General Studies

# జనరల్ మెంటల్ ఎబిలిటి

**పార్ట్ - ఎ**

**జనరల్ మెంటల్ ఎబిలిటి, అడ్మినిస్ట్రేటివ్ మరియు సైకలాజికల్ ఎబిలిటీస్**

(గత వారం తరువాయి...)

48. ఈ క్రింది దత్తాంశ మధ్యగతాన్ని కనుగొనండి. (రెండు దశాంశ స్థానాలకు సవరించండి).

| వేరియబుల్స్ | పౌన:పున్యం |
|---|---|
| 15-25 | 4 |
| 25-35 | 11 |
| 35-45 | 19 |
| 45-55 | 14 |
| 55-65 | 0 |
| 65-75 | 2 |

1. 39.26 2. 40.26
3. 41.56 4. 42.65

49. ఈ క్రింది చిత్రంలో త్రిభుజాల సంఖ్యను కనుగొనండి :



1. 36 2. 32
3. 48 4. 52

50. ఎ,బి,సి,డి.ఇ,ఎఫ్ మరియు జి అనే పేరుతో ఉన్న ఏడుగురు అబ్బాయిలలో ప్రతి ఒక్కరికి వారంలోని వేర్వేరు రోజున పరీక్ష ఉంటుంది. ఆదివారం నుండి ప్రారంభమై అదే వారంలోని శనివారం ముగుస్తుంది. సి మరియు ఏ లకు మధ్య కేవలం ఇద్దరు వ్యక్తులకు మాత్రమే వారి పరీక్ష కలదు. బి తక్షణ ముందు ఇ కు పరీక్ష కలదు. సి తక్షణ ముందు ఎఫ్ కు పరీక్ష కలదు. ఎ తర్వాత జి కు మాత్రమే పరీక్ష ఉంటుంది. ఈ క్రింది ఎంపికలలో ఏది అబ్బాయి యొక్క సరైన జతను మరియు అతని పరీక్ష రోజుని సూచిస్తుంది?
1. ఎ - గురువారం
2. జి - శుక్రవారం
3. సి - మంగళవారం
4. బి - సోమవారం

51. కింది ధృవీకరణ (ఎ) మరియు కారణం (ఆర్)లను పరిగణించండి మరియు సరైన కోడ్‌ను ఎంచుకోండి.
ధృవీకరణ (ఎ) - ఎబి పాజిటివ్ బ్లడ్ గ్రూప్ ఉన్న వ్యక్తిని యూనివర్సల్ రిసీపియెంట్ అంటారు.
కారణం (ఆర్) -
ఎబి పాజిటివ్ బ్లడ్ గ్రూప్ ఉన్న వ్యక్తికి ప్లాస్మాలో ఎ & బి యాంటిజెన్‌లు మరియు యాంటీబాడీలు ఉన్నాయి.
కోడ్ -
1. (ఎ) మరియు (ఆర్) సరైనవి మరియు (ఎ) యొక్క సరైన వివరణ (ఆర్).
2. (ఎ) మరియు (ఆర్) సరైనవి, కాని (ఎ) యొక్క సరైన వివరణ (ఆర్) కాదు.
3. (ఎ) నిజం, అయితే (ఆర్) తప్పు
4. (ఎ) మరియు (ఆర్) రెండూ తప్పు

52. ఈ దిగువ ప్రశ్నలో ఇవ్వబడిన నాలుగు ప్రత్యామ్నాయాలు ఎ,బి,సి మరియు డిలో మాతృకను పూర్తి చేసే సరైన సమాధాన చిత్రాన్ని ఎంచుకోండి.




ఇటీవల కాలంలో APPSC,TSPSC ప్రశ్నాపత్రాలో కాన్సెప్ట్‌బేస్డ్ ప్రశ్నలు ఎక్కువగా వస్తున్నాయి. 17-3-2024న జరిగిన Group-I ప్రశ్నాపత్రంలోని జనరల్ మెంటల్ ఎబిలిటి,అడ్మినిస్ట్రేటివ్ మరియు సైకలాజికల్ ఎబిలిటీ ప్రశ్నలను, జవాబులను ప్రజ్ఞ పాఠకుల అవగాహన కొరకు అందిస్తున్నాం.




1. బి 2. డి
3. సి
4. పై చిత్రాలు ఏవీ మాతృకను పూర్తి చేయలేవు.

53. 63 కి.మీ./గం వేగంతో ప్రయాణించే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ 199.5 మీటర్ల పొడవు ఉన్న విశాఖపట్నం రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫారమ్‌ను 21 సెకన్లలో దాటగలదు. 157 మీటర్ల పొడవు మరియు వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కి వ్యతిరేక దిశలో గంటకు 54 కి.మీ./గం వేగంతో ప్రయాణిస్తున్న దూరంతో ఎక్స్‌ప్రెస్ పూర్తిగా దాటడానికి (వారు కలిసిన క్షణం నుండి) వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు ఎంత సమయం పడుతుంది?
1. 8 సెకన్లు
2. 10 సెకన్లు
3. 12 సెకన్లు
4. 16 సెకన్లు

54. ఈ క్రింది బార్ చార్ట్‌ని అధ్యయనం చేసి క్రింద ఇవ్వబడిన ప్రశ్నకు సమాధానం ఇవ్వండి. 2024లో వివిధ ఐఐటి ల నుండి బి.టెక్. పరీక్షకు హాజరైన మరియు ఉత్తీర్ణులైన విద్యార్థుల సంఖ్యను చార్ట్ చూపుతుంది.
భారతదేశంలోని వివిధ ఐఐటీల నుండి బి.టెక్. పరీక్షకు హాజరైన మరియు ఉత్తీర్ణులైన విద్యార్థుల సంఖ్య
ఐఐటి కాన్పూర్ మరియు ఐఐటి పూణే నుండి పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థుల సంఖ్య ఐఐటి మద్రాస్, ఐఐటి తిరుపతి మరియు ఐఐటి బాంబే నుండి పరీక్షకు హాజరైన విద్యార్థుల సగటు సంఖ్యలో




ఎంత శాతం? (వరుసక్రమంలో)
1. 60% మరియు 85%
2. 64% మరియు 90%
3. 65% మరియు 75%
4. 62% మరియు 90%

55. ఈ క్రింది ఇచ్చిన ప్రకటనలను మరియు తీర్మానాలను చదవండి. ఇచ్చిన ప్రకటనల నుండి తార్కికంగా అనుసరించే తీర్మానాలను ఎంచుకోండి.
ప్రకటనలు -
ప్రొఫెసర్లందరూ వైద్యులు
వైద్యులందరూ ఇంజనీర్లే,
కొందరు ప్రొఫెసర్లు లాయర్లు,
తీర్మానాలు -
1. ప్రొఫెసర్లందరూ ఇంజనీర్లు
2. ఇంజనీర్లందరూ లాయర్లు
3. కొందరు వైద్యులు లాయర్లు.
1. తీర్మానం 1 మాత్రమే అనుసరిస్తుంది.
2. తీర్మానాలు 1 మరియు 3 మాత్రమే అనుసరిస్తాయి.
3. తీర్మానాలు 1 మరియు 2 మాత్రమే అనుసరిస్తాయి.
4. తీర్మానాలు 2 మరియు 3 మాత్రమే అనుసరిస్తాయి.

56. మీరు సార్వత్రిక ఎన్నికలు 2024లో ఒక పోలింగ్ స్టేషన్‌కు పోలింగ్ అధికారి అని మరియు మావోయిస్ట్ ప్రాబల్యం ఎక్కువగా ఉన్న ప్రాంతంలో ఆ పోలింగ్ బూత్ ఉందని భావించండి. పోలింగ్ రోజున మావోయిస్టుల బృందం వచ్చి ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తూ తుపాకులతో కాల్పులు జరిపి కార్యకలాపాలకు అంతరాయం కలిగించేందుకు ప్రయత్నించారు. అపుడు మీరు ఏమి చేస్తారు?
1. వెంటనే పోలింగ్‌ను ఆపివేసి, సంఘటన గురించి మీ ఉన్నతాధికారులకు తెలియజేయడం
2. పోలీసులను అదనపు బలగాలను సమకూర్చుకొని అక్కడ ఉన్న మావోయిస్ట్‌లను ప్రతిఘటించమని కోరడం.
3. అక్కడ ఉన్న పోలీసు బలగాలకు తెలియజేయడం మరియు ముఖ్యమైన పత్రాలు మరియు ఇవిఎమ్‌ల భద్రత నిర్ధారించమని వారిని కోరడం.
4. మావోయిస్టులకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయమని మీక్రింది స్థాయి అధికారులను మరియు ఓటర్లను అడగడం.

57. r వ్యాసార్థం గల ఒక వృత్తం 2p చుట్టుకొలత గల బహుభుజి యొక్క అన్ని వైపులు nని తాకితే, అపుడు ఆ బహుభుజి యొక్కవైశాల్యం ఎంత అవుతుంది?
1. p+n/2r
2. (p-n)r
3. (2p-n) r
4. pr

58. ఒక రిక్రియేషన్ క్లబ్‌లో సామ్, గౌతమ్, నగేష్, దీపక్ మరియు అనుప్ పేకాట ఆడుతున్నారు. సామ్ గౌతమ్‌తో ఇలా అంటాడు. నువ్వు నాకు మూడు కార్డులు ఇస్తే నీ వద్ద అనూప్ తో సమానంగా మరియు నేను నీకు మూడు కార్డ్‌లు ఇస్తే నీ వద్ద దీపక్‌తో సమానంగా కార్డులు ఉంటాయి. సామ్ మరియు గౌతమ్ ఇద్దరి దగ్గర కార్డ్‌లు కలిపితే అవి దీపక్ మరియు అనూప్ ఇద్దరి దగ్గర ఉన్న కార్డ్‌లు కంటే 10 ఎక్కువ ఉన్నాయి. నగేష్ దగ్గర ఉన్నదానికంటే గౌతమ్ దగ్గర రెండు కార్డ్‌లు ఎక్కువ ఉంటే మరియు మొత్తం కార్డ్‌ల సంఖ్య 133 అయితే, గౌతమ్ దగ్గర ఎన్ని కార్డ్‌లు ఉన్నాయి?
1. 35 2. 45
3. 20 4. 25

59. కింది ప్రశ్నలో చిత్రం (ఎ), ఈ దిగువన ఉన్న ప్రత్యామ్నాయ పి, క్యూ, ఆర్, మరియు యస్ చిత్రాలలో ఎందులో భాగంగా ఉందో మీరు కనుగొనండి.




1. P 2. Q
3. R 4. S

60. ఒక నిర్దిష్ట కోడ్ భాషలో బీహార్‌ను ఉత్తరప్రదేశ్‌గా, ఉత్తరప్రదేశ్‌ను పంజాబ్‌గా, పంజాబ్‌ను అస్సాంగా, అస్సాంను గోవాగా, గోవాను బెంగుళూరుగా మరియు బెంగుళూరును సిక్కింగా కోడ్ చేస్తారు. అయితే భారత ప్రధాని ఇటీవల ఏ రాష్ట్రంలో ఎయిమ్స్‌ను ప్రారంభించారు?
1. గోవా
2. అస్సాం
3. పంజాబ్
4. బీహార్

**జవాబులు :**

| | | | | |
|---|---|---|---|---|
| 48)1 | 49)1 | 50)2 | 51)1 | 52)2 |
| 53)4 | 54)4 | 55)4 | 56)2 | 57)3 |
| 58)3 | 59)4 | 60)3 | | |

సూర్య



# గిరినాథ్‌చౌదరి కుటుంబానికి టిడిపి అండ

- బాధ్యులను వదిలే ప్రసక్తే లేదు : జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి
- గిరినాథ్‌చౌదరి మృతదేహానికి నివాళులు అర్పించిన జిల్లా టిడిపి నేతలు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ :** గత రెండు రోజుల క్రితం మండల పరిధిలోని బొమ్మిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకుడు గిరినాథ్‌చౌదరిని గ్రామానికి చెందిన వైకాపా నాయకులు హత్య చేశారు. ఈ సందర్భంగా జిల్లా టిడిపి అధ్యక్షులు తిక్కారెడ్డి, జిల్లా టిడిపి నాయకులు ఆదివారం బొమ్మిరెడ్డిపల్లె గ్రామానికి చేరుకొని టిడిపి యువనాయకుడు గిరినాథ్‌చౌదరి మృతదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం తిక్కారెడ్డి మాట్లాడుతూ గిరినాథ్‌చౌదరిని హత్య చేసిన వైకాపా నాయకులను వదిలే ప్రసక్తేలేదని, వారు ఎంతటివారైనా సరే చట్టపరమైన శిక్ష పడేలా చూస్తామన్నారు. గిరినాథ్‌చౌదరి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. గిరినాథ్‌చౌదరి అంత్యక్రియలకు పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ.శ్యాంబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.మీనాక్షినాయుడు,



గిరినాథ్‌చౌదరి మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే, నాయకులు

రాష్ట్ర కార్యదర్శి ఎర్రసాని నాగేశ్వరరావుయాదవ్, కేఈ.రుద్రఫణిగౌడ్, స్థానిక టిడిపి నాయకులు టిడిపి జెండాను గిరినాథ్‌చౌదరి మృతదేహంపై ఉంచి శ్రద్ధాంజలి ఘటించి, నివాళులు అర్పించారు.

**గ్రామంలో పోలీస్ పికెట్**

టిడిపి నాయకుడు గిరినాథ్‌చౌదరి హత్యను దృష్టిలో ఉంచుకొని బొమ్మిరెడ్డిపల్లె గ్రామంలో ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు పికెట్ ఏర్పాటు చేసినట్లు సిఐ మధుసూధన్‌రావు, ఎస్సై సునీల్‌కుమార్‌లు తెలిపారు. అలాగే గిరినాథ్‌చౌదరి హత్యకు సంబందించి గ్రామానికి చెందిన వైకాపా నాయకులు ఏ1 ఎస్.రమేష్, ఏ2 ఎస్.రామకృష్ణ, ఏ3 చిన్నపామయ్య, ఏ4 ఎస్.ప్రవీణ్, ఏ5 చంద్రశేఖర్, ఏ6 మధుసూధనరెడ్డి, ఏ7 ఎన్.ఆనందపద్మనాభరెడ్డి, 8 చక్రపాణిరెడ్డి, ఏ9 భాస్కర్‌రెడ్డి, ఏ10 జగదీష్‌రెడ్డి, ఏ11 జగన్‌మోహన్‌రెడ్డి, ఏ12 వెంకటేష్‌రెడ్డి, ఏ13 మురళీరెడ్డి, ఏ14 సురేంద్రనాథ్‌రెడ్డి, ఏ15 తేజేశ్వర్‌రెడ్డి, ఏ16 చైతన్యరెడ్డిలపై కేసు నమోదు చేసినట్లు సిఐ మధుసూదనరావు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల టిడిపి నాయకులు బొమ్మిరెడ్డిపల్లె సుబ్బరాయుడు, బొమ్మన శివశంకర్‌రెడ్డి, ఎల్‌ఈ.జ్ఞానేశ్వర్‌గౌడ్, విజయమోహన్‌రెడ్డి, బలరాంగౌడ్, రామళ్ళకోట రామకృష్ణఆచారి, పుల్లగుమ్మి నాగేశ్వర్‌రెడ్డి, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి గిరినాథ్‌చౌదరి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## గౌరు దంపతులను కలిసిన టీడీపీ నాయకులు

**కల్లూరు, మేజర్‌న్యూస్:** పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, నందికొట్కూరు టీడీపీ సీనియర్ నాయకుడు గౌరు వెంకటరెడ్డిలను సోమవారం టీడీపీ నాయకులు కలిశారు. 31వవార్డు టీడీపీ నాయకులు గుణంపల్లి శ్రీనివాసరెడ్డి, ఓబుల్‌రెడ్డి, రామిరెడ్డి, చాకలి సురేష్, శ్రీనివాసరెడ్డి, కార్యకర్తలు గౌరు దంపతులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువా అందజేసి అభినందనలు తెలిపారు.



గౌరు దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

## శ్రీశైలంలో వైభవంగా మల్లన్న వెండి రథోత్సవం



**శ్రీశైలం,మేజర్‌న్యూస్:** శ్రీశైల క్షేత్రంలో సోమవారాన్ని పురస్కరించుకొని భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లకు సాయంత్రం వెండి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామి,అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ సేవను నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై ఆశీనులను చేసి,అర్చకులు వేద మంత్రోచ్ఛరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## న్యాయవాదుల వెల్ఫేర్ ఫండ్ యాక్ట్‌ను సవరించాలి

**కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్:** న్యాయవాదుల వెల్ఫేర్ ఫండ్ యాక్ట్ సెక్షన్15(1)ని సవరించాలని కర్నూలు ఎమ్మెల్యే టీజీ భరత్‌ను కర్నూలు జిల్లా బార్ అసోసియేషన్ నాయకులు కోరారు. సోమవారం నగరంలోని టీజీ భరత్ కార్యాలయంలో బార్ అసోసియేషన్ నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం తరహాలోనే ఆంధ్రప్రదేశ్‌లో కూడా వెల్ఫేర్ ఫండ్‌ను 65సంవత్సరాలకు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు క్రిష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి బి.ఎస్.రవికాంత్‌ప్రసాద్, న్యాయవాదులు నిత్యజీవన్‌రాజ్, విక్రమ్‌సింగ్, మెహబూబ్‌బాష, సుమన్, మాజీ అధ్యక్షుడు తెలంగాణ నాయుడు, మోహన్‌బాబు, రాజేష్‌బాబు పాల్గొన్నారు.



టీజీ భరత్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న న్యాయవాదులు

## ఎన్‌బీకే ఫ్యాన్స్ రక్తదాన శిబిరం



అభిమానులను అభినందిస్తున్న టీడీపీ నాయకులు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** నగరంలోని విశ్వభారతి డయాగ్నోస్టి క్ సెంటర్‌లో హిందూపురం హ్యాట్రిక్ ఎమ్మెల్యే, తెలుగు చిత్ర సినీనటుడు నందమూరి బాలక్రిష్ణ పుట్టినరోజు సందర్భంగా సోమవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఎన్‌బీకే ఫ్యాన్స్ అసోసియేషన్ సేవా సమితి నాయకులు పేరపోగు రాజు, లతీఫ్, ఆర్యశంకర్‌లో ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి వై.నాగేశ్వరరావుయాదవ్ ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. రక్తదానం చేసిన అభిమానులను అభినందించారు. అనంతరం కేక్ కట్ చేశారు.

## నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలి

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేసి నకిలీ విత్తనాలను అరికట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రతినిధి బృందం డిమాండ్ చేసింది. సోమవారం బృందం గొందిపర్ల, పూలతోట, దొడ్డిపాడు, తాండ్రపాడు గ్రామాల్లో భూములను పరిశీలించింది. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణ మాట్లాడుతూ రుతుపవనాలు వచ్చి వర్షాలు సమృద్ధిగా పడుతున్నాయని, రైతులందరూ పొలాలను విత్తనాలు వేయడానికి సిద్ధం చేసుకుంటున్నారన్నారు. రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలు, మందులను ప్రభుత్వం సబ్సిడీపై అందజేయాలన్నారు. ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20వేలు ఇస్తానని హామీ ఇచ్చిందని, వెంటనే ఆ హామీని అమలు చేయాలని కోరారు. నకిలీ విత్తనాలపై వ్యవసాయాధికారులు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, బాలపీర, చంద్రయ్య, రామక్రిష్ణ, శ్రీనివాసరెడ్డి, గోపాల్ పాల్గొన్నారు.



భూములను పరిశీలిస్తున్న దృశ్యం

## ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షికి సన్మానం చేస్తున్న వైసీపీ నాయకులు



ఎమ్మెల్యే విరుపాక్షిని సన్మానిస్తున్న తెర్నెకల్ వైసిపి నాయకులు

**చిప్పగిరి, మేజర్‌న్యూస్ :** ఆలూరు ఎమ్మెల్యే గా విజయం సాధించిన వైసిపి అభ్యర్థి బుసినే విరుపాక్షిని దేవనకొండ మండలం తెర్నెకల్ గ్రామ వైసీపీ నాయకులు రాజన్నతో పాటు మరికొంతమంది వైసీపీ నాయకులు శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. మండలంలో అత్యధిక మెజారిటీ సాధించడంలో వైసీపీ నాయకులు ఎనలేని కృషి చేశారని ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. తన గెలుపుకోసం పాటుపడ్డ కార్యకర్తలను, నాయకులను మరవనని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

### ఉచిత వైద్య శిబిరాన్ని

## జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలి



ఆహ్వానం అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో పనిచేస్తున్న జర్నలిస్టులు వారి కుంంబ సభ్యులు ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కర్నూలు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి జయమ్మ కోరారు. గ్రంధాలయ మాజీ చైర్మన్ కేజీ గంగాధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ వారంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరానికి రావాలని జర్నలిస్టులకు సోమవారం ఆహ్వానం అందజేశారు. ఉచిత వైద్యశిబిరంలో కంటి పరీక్షలు, ఈసీజీ, బీపీ, షుగర్ వంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫోటో వీడియో జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మీసాల రామస్వామి, జర్నలిస్టులు మధుసూధన్‌రెడ్డి, శ్రీనివాసులు, రవి, మద్దిలేటి, రఫిక్, నరసింహులు పాల్గొన్నారు.

## రైతులకు విత్తనాలు పంపిణీ

**కోడుమూరు: మేజర్న్యూస్:** కోడుమూరు మండల కేంద్రము నందు రైతు భరోసా కేంద్రాల్లో కందులు, కొర్రల విత్తనాలను రైతులకు అందజేయనున్నట్లు ఏవో రవి ప్రకాష్ తెలిపారు. కందులు, ఐసిపిల్(ఆశ )87119రకం కేజీ రూ.98 రూపాయలు , కొర్రలు %హాxూ% 3156 రకం కేజీ రూ.44 రూపాయలు చొప్పున రైతులకు అందించడం జరుగును. ప్రతి రైతు కూడా రైతు భరోసా కేంద్రంను సంప్రదించి విత్తనాలు తీసుకోవాల్సిందిగా తెలియజేయడమైనది.అలాగే మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఎరువులు మరియు పురుగు మందులు మరియు విత్తనల దుకాణం ను పరిశీలించి వారి రికార్డులు సరి చేయవలసిందిగా ఆదేశించి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించవలసిందిగా తెలిపి, ఎక్కడైనా రైతులకు, డీలర్స్ ఇబ్బంది కలిగించిన ఎడల ఎడల రైతులు మండల వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకు రావలసిందిగా తెలుపుతూ మండల రైతులను కోరడమైనది.



సూర్య



## ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డిని కలిసిన
# కర్నూలు ఆర్డీవో

**కల్లూరు, మేజర్‌న్యూస్:** పాణ్యం ఎమ్మెల్యేగా గెలిచిన గౌరుచరితారెడ్డిని సోమవారం కర్నూలు ఆర్డీవో శేషిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నందికొట్కూరు టీడీపీ సీనియర్ నాయకుడు గౌరు వెంకటరెడ్డి దంపతులకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



గౌరు దంపతులకు పుష్పగుచ్చం అందజేస్తున్న దృశ్యం

## సీనియర్ బాలకృష్ణ అభిమానుల సంఘం ఆధ్వర్యంలో
# పుట్టినరోజు వేడుకలు



కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్:** నట సింహం నందమూరి బాలకృష్ణ 64వ జన్మదిన వేడుకలను సీనియర్ బాలకృష్ణ అభిమానుల సంఘం నాయకులు ఎస్‌వీ ఎంటర్‌ప్రైజెస్ నాగభూషణం వారి మిత్రబృందం ఆధ్వర్యంలో బాలకృష్ణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది తులసిరెడ్డి మరియు 12వ వార్డు కౌన్సిలర్ కండె శ్యామ్ సుందర్‌లాల్‌లు హాజరయ్యారు. అనంతరం సీనియర్ బాలకృష్ణ అభిమానులు పట్టణంలోని టెక్కె మార్కెట్‌యార్డు నందు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను తులసిరెడ్డి, కండె శ్యామ్ సుందర్‌లాల్‌లు కట్‌చేసి బాలయ్య 64వ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు, సుదర్శన్, పఠాన్ జాకీర్, మాలిక్ బాష తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్తు దీపాలతో మహిళా సమైఖ్య సభ్యులు

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్:** జూపాడుబంగ్లా మండలలోని మహిళా సమైఖ్య భవనంను సోమవారం పొదుపు మహిళలు విద్యుత్తు దీపాలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఏపీఎం అంబమ్మ మాట్లాడుతూ 12వతేదీన ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా మహిళా సమైఖ్య భవనంను ప్రత్యేక విద్యుత్తు దీపాలతో అలంకరించి వెల్‌కమ్ సీఎం సార్ ప్ల కార్డులతో కొవ్వొత్తులతో ముఖ్యమంత్రికి స్వాగతం, ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రికి మండల మహిళా సమైఖ్య తరుపున శుభాకాంక్షలు తెలిపారు.




కొవ్వొత్తులతో స్వాగతం పలుకుతున్న మహిళా సమైఖ్య మహిళలు

# మహానంది ఏఎస్ఐకి ఎస్ఐగా పదోన్నతి



మహానంది ఎస్ఐగా బాధ్యతలు తీసుకున్న బాల చంద్రుడు

**మహానంది, మేజర్‌న్యూస్:** మహానంది పోలీసు స్టేషన్‌లో ఏఎస్ఐగా పనిచేస్తున్న బాల చంద్రుడు ఎస్ఐగా పదోన్నతి పొందారు. నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు మహానంది ఎస్ఐ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. పదోన్నతి పొందిన బాల చంద్రుడును మహానంది అదనపు ఎస్ఐగా బాధ్యతలను ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారని ఆయన సోమవారం మహానంది పోలీసు స్టేషన్‌లో బాధ్యతలు తీసుకున్నట్లు తెలిపారు. ఎస్ఐగా పదోన్నతి పొందిన బాల చంద్రుడుని అభినందించారు.

# ఉమామహేశ్వరుల పల్లకిసేవ

**బనగానపల్లెరూరల్,న్యూస్:** యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానం నందు సోమవారం సందర్భంగా స్వామి వారి పల్లకీసేవ మహోత్సవం నిర్వహించబడింది. ప్రదోశకాల ప్రత్యేక పూజల అనంతరం స్వామి అమ్మవార్లను పల్లకీ నందు కూర్చొబెట్టి పూజలు నిర్వహించిన అనంతరం పల్లకి ఉత్సవం నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.వొ చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



పల్లకి సేవలో స్వామి వారు

## జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో
# రావూస్ విద్యాసంస్థల ప్రభంజనం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని రావూస్ విద్యాసంస్థలు జేఈఈ అడ్వాన్స్, నీట్, ఈఏపీసెట్‌లలో విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి ర్యాంక్‌లు సాధించినట్లు కళాశాల చైర్మన్ అప్పారావు, డైరెక్టర్ మోనిచంద్రలు పేర్కొన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ ఆదివారం వెలువడిన జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో రావూస్ కళాశాల విద్యార్థి బి.వి.కార్తికేయ శర్మ ఆల్ ఇండియా ర్యాంక్, 1514 సాధించారని తెలిపారు. కళాశాల ప్రారంభం నుంచి కోచింగ్ ఓరియెంటెడ్ కళాశాలగా నిర్వహిస్తూ ప్రతి సంవత్సరం జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్ ర్యాంకులతో పాటు నీట్, ఈఏపీసెట్‌లో అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్నామని తెలిపారు. ఇంతటి ర్యాంకు సాధించడానికి కృషి చేసిన జేఈఈ అధ్యాపక బృందాన్ని తల్లిదండ్రులను అభినందించారు.



ర్యాంక్ సాధించిన కార్తీకేయ శర్మను అభినందిస్తున్న అప్పారావు, మోనిచంద్రలు

# ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు



కేక్ కట్‌చేసి వేడుకలు జరుపుకుంటున్న వీరభద్రగౌడు, అభిమాన సంఘం నాయకులు

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** సినీహీరో హిందూపురం ఎంఎల్ఏ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఆలూరు టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం టిడిపికార్యాలయంలో ఇంచార్జి వీరభద్రగౌడు,యువ నాయకుడు గిరిమల్లేష్ గౌడు, టిడిపి నాయకులు మాజీ జడ్పిటిసి మీనాక్షి నాయుడు, మనేకుర్తి రాజశేఖర్,మండల కన్వీనర్లు విజయ్,అశోక్ యాదవ్,పాల్ రెడ్డి,నందమూరి అభిమాన సంఘం నాయకులు డాక్టర్ నెట్టెప్ప,అంజి,అంబన్న,రాము యాదవ్, నరసప్ప,జగన్‌లు కేక్‌కట్ చేసి టిడిపి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎంఎల్ఏగా మూడు సార్లు విజయం సాదించారని అలాగే బసవతారక క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్‌గా పేద ప్రజలకు సేవలందిస్తున్నారని అటువంటి నాయకుడు బాలకృష్ణ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు హంపయ్య, అంజినయ్య, వెంకటేష్, శీనప్ప, ముద్దరంగయ్య, ఈరన్న, బిల్లేకల్ వెంకటేష్, ఉచ్చీరప్ప, బండిగింజల రంగన్న, పంపాపతి, గోవిందు, తిమ్మారెడ్డి యాదవ్, మహేష్, శేషాద్రినాయుడు, నాగేంద్ర, ప్రభాకర్, గురుస్వామి, శివస్వామి, గోపాల్, యంకన్న, జలంధర్, ఇమాం, సూరి, రంగయ్య, హనుమప్ప, మల్లికార్జునలు పాల్గొన్నారు.

## బీసీ ఇందిరమ్మకు ఘనస్వాగతం పలికిన
# చిన్నరాజుపాలెం తండావాసులు

**బనగానపల్లెమేజర్,న్యూస్ :** బనగానపల్లె మండల పరిధిలోని చిన్నరాజుపాలెం తాండ గ్రామంలో నంద్యాల జిల్లా టీడీపీ ఎస్సీసెల్ అద్యక్షులు క్రిష్ణ నాయక్ ఆధ్వర్యంలో విజయోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బనగానపల్లె ఎమ్మెల్యేగా బీసీ జనార్ధన్ రెడ్డి అత్యంత మెజార్టీతో గెలవడంతో ఈ విజయోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ ఇందిరమ్మ హాజరయ్యారు. ఆమె గ్రామానికి చేరుకోగానే గ్రామంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు ఘనస్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు రాష్ట్రం రాక్షస పాలనతో వెనుకబడిపోయిందని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు బనగానపల్లె ఎమ్మెల్యేగా బీసీ జనార్ధన్ రెడ్డి ఉంటేనే నియోజకవర్గంలో అభివృద్ధి సాధ్యమవుతుంది.




ఇందిరమ్మకు ఘనస్వాగతం పలుకుతున్న తాండా వాసులు

# రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి



సూచనలు చేస్తున్న జీజీజీహెచ్ సూపరింటెండెంట్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ సి.ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆసుపత్రిలోని ఓపీ కౌంటర్, క్యాజువాలిటీ విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ-డిజిటల్ కౌంటర్‌కు మంచి స్పందన వస్తుందని, మరో కౌంటర్‌ను మంగళవారం ప్రారంభించాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు ఓపీ త్వరగా ఇవ్వడం వల్ల వారికి వైద్యం త్వరితగతిన అందుతుందన్నారు. అనంతరం అక్కడున్న సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ వెంకటరమణ, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ పాల్గొన్నారు.

# ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సినీ హీరో, హిందూపురం హ్యాట్రిక్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు వేడుకలు మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే ఎన్ఎండి ఫరూక్, నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌ల ఆధ్వర్యంలో బాలకృష్ణ అభిమానుల సమక్షంలో కేక్‌కట్‌చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్ఎండి ఫరూక్, ఫిరోజ్‌లు మాట్లాడుతూ నేటి తరంలో సాంఘిక, పౌరాణిక జానపద చిత్రల్లో నటించి మెప్పించిన ఏకైక నటుడు, సినీ రంగం నుంచి వచ్చి హిందుపురం శాసనసభ్యునిగా మూడోసారి ఎన్నికై ప్రజా సేవలో కూడా తనకు ఎవరూ సాటిలేరని నిరూపించుకుని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా వేలాదిమంది ప్రాణాలు కాపాడిన మహోన్నత వ్యక్తి నందమూరి బాలకృష్ణ అన్నారు. 64వ పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. వారికి ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని వారు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నామన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఫరూక్, ఫిరోజ్

# డ్రైవర్ నిర్లక్ష్యంతోనే మెడికో మృతి

- మెడికల్ కాలేజ్ సమీపంలో స్పీడ్ బ్రేకర్లను వేయాలి
- ఆర్టీసీ డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని మేడుకో ధర్నా






**కర్నూల్ క్రైమ్ మేజర్ న్యూస్ :** ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా కర్నూల్ మెడికల్ కళాశాలలో మూడో సంవత్సరం చదువుతున్న తేజేశ్వర్ రెడ్డి మృతి చెందాడని మెడికల్ విద్యార్థులు ధర్నా చేశారు. కారణమైన డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం కర్నూల్ మెడికల్ కళాశాల ఆవరణ ముందు మేడికోలు ఆందోళనలే చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజ్ సమీపము ముందు స్పీడ్ బ్రేకర్లను వేయాలి డిమాండ్ చేశారు. పోలీసులు వచ్చి ఇప్పటికైనా అధికారులు స్పందించి తేజేశ్వర్ రెడ్డికి న్యాయం చేయకపోతే మరింత ఆందోళన ఉదృతం చేస్తామన్నారు. దాదాపు 800 మందితో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని మేడికో లను శాంతింప చేశారు. సాయంత్రం ఏడు గంటల సమయంలో కాలేజీ విద్యార్థులు తేజేశ్వ ర్ రెడ్డి ఆత్మ కు శాంతి చేకూరాలని కాలేజీ గేటు ముందు క్యాండిల్ లైట్ తో ఘనంగా నివాళులర్పించారు. ధర్నా కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ విద్యార్థి సంఘం నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కర్నాటక మద్యానికి అడ్డగా మారిన

# బసలదొడ్డి గ్రామం

**ఒకటెట్రా ప్యాకెట్ ధర రూ. 75లు నుంచి రూ.100లు విక్రయం**

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామం కర్నాటక మద్యానికి అడ్డగా మారిన కనీసం సెబ్ . సివిల్ పోలీసుఅధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు గ్రామంలో సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా గ్రామంలో గతంలో ఇద్దరు లేదా ముగ్గురు కలసి కర్నాటక మద్యం విక్రయించే వారని అయితే ఎన్నికల సందర్భంగా మిగిలిన కొంత మంది గ్రామ నాయకులు మద్యం విక్రయదారులు తమతమ వ్యాపారులను మాను కోవాలని లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. దీంతో వారు తమ వ్యాపారులను మానుకొన్నట్లు విస్వశనీయ సమాచారం. అయితే గ్రామంలో ఒకే ఒక్కడు కర్నాటక రాష్ట్రం నుండిరోజువిడిచి రోజు పదినుంచి 20వరకు కర్నాటక మద్యం బాక్సలను (టెట్రాప్యాకెట్లును) గ్రామంలోకి రావాణాచేస్తున్నా స్థానిక పోలీసులు. సెబ్ పోలీసులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అలాగే ఓకొక్క టెట్రాప్యాకెట్ ధర.రూ 75లునుంచి రూ100లు విక్రయిస్తూ సోమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సెబ్. సివిల్ పోలీసులు కర్నాటక మద్యం విక్రయిస్తున్న వారిపై దాడులు నిర్వహించి మద్యం లేని రహిత గ్రామంగా ఉండేటట్టు చూడాలని పలువురు గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

# మంత్రాలయం పరిసరాలలో ఉన్న పవిత్ర స్థలాలు

**మంత్రాలయంమేజరున్యూస్ః** మంత్రాలయం పరిసరాలలో జగద్గురులు శ్రీరాఘవేంద్రస్వామికి చెందిన పవిత్ర స్థలములు 26 కలవు.

**1)ఇభరామాపురంః** మహిమాన్వితులైన శ్రీకృష్ణాచార్యులు దైవాంశ సంభూతులు. వీరు పంచముఖి హనుమదుపాసకులు, ఉన్నచోటనే తిరుపతి తిమ్మప్పని బ్రహ్మోత్సవం చూపించారట. వీరిని భక్తులు అప్పావరు అని ప్రీతితో పిలిచి గౌరవిస్తారు. వీరు స్నానం చేసే సమయంలో విచిత్రమైన దేవలోకమున ఉండు సుగంధపు సువాసన చుట్టూ విస్తరిల్లి ఘుమ ఘుమాయమానంగా ఉండేదట. వీరు స్నానం చేసిన నీటిని ఒళ్ళుకు రాసుకున్న వారి కుష్టురోగాదులు పరిహారమయ్యేవట. వీరు శ్రీరాఘవేంద్రుల అంతరంగ భక్తులు. మంత్రాలయం నుంచి 5 కిలోమీటర్ల దూరంలో ఇభరామాపురం ఉన్నది. శ్రీరాఘవేంద్రుల ఆరాధనకు 15 రోజులు ముందుగా ఇభ రామాపురంలో అప్పావర ఆరాధన వారి వంశస్తులు నేటికీ జరుపుతున్నారు.

**2) కొండాపురంః** ఇక్కడ శ్రీమఠం పరంపరలో వచ్చిన శ్రీభువనేంద్రతీర్థులు ప్రతిష్టాపన చేసిన చిన్న ఆంజనేయ స్వామి విగ్రహం ఉంది. ఇది మంత్రాలయానికి 2 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక్కడ చాతుర్మాస్యదీక్ష ముగించిన మంత్రాలయం ప్రస్తుత పీఠాధిపతులు సీమోల్లంగన కొరకు వచ్చి దర్శనం చేయు సాంప్రదాయం ఉన్నది. ఈసమీపం లోనే బృహత్తరమైన గోశాల ఒకటి ఉన్నది. వందలాది గోసంరక్షణ అవిచ్ఛిన్నంగా జరుగుతోంది. ఇక్కడి నుండి వచ్చే గోక్షీరం నుండి తయారు చేయు శ్రీరాయర పంచామృతం భక్తులకు ప్రతిరోజూ ప్రసాదంగా అందుతోంది.

**3) మాధవరం సమీపంలో తుంగభద్ర తీరం ఉంది.:** త్రేతాయుగంలో ఇక్కడి అడవిలో శ్రీరామచంద్రుడు సీతను వెతుకుతూ వచ్చినపుడు 7 ఘడియలు ఓనల్లని బండరాయిపై 7 ఘడియలు విశ్రమించాడని చరిత్ర వివరిస్తోంది. ఇది మంత్రాలయం నుంచి 6 కిలోమీటర్ల దూరంలో ఉంది. అదే నల్లని బండరాయి నుంచి ప్రస్తుత శ్రీరాఘవేంద్రస్వామి కొలువైన బృందావనాన్ని శ్రీరాఘవేంద్రుల ఆదేశాలతో అప్పటి ఆదోని దీవాన్ వెంకన్న పంతులు చేయించారట.

**4)శ్రీపంచముఖిక్షేత్రం(గణధాళ)ః** ఇప్పటికి సుమారు350 సంవత్సరాల క్రితం కొండమీద తను శ్రీరాయర తపస్సుకు మెచ్చి సన్నిహితుడై ఉన్నానని పంచముఖి ఆంజనేయుడు శ్రీఅనంతాచార్యులకు ప్రత్యక్షమై తానుండే చోటును చూపించి ఆరాతి బండలోనే అదృశ్యమయ్యాడట. ఇలా సదా భక్తులతో పూజా సేవాదులను స్వీకరించి వరం ఇచ్చే పంచముఖ హనుమంతుడిని జాగ్రత స్థలం గణధాళం పంచముఖి క్షేత్రం 22 కిలోమీటర్ల దూరంలో ఉంది.

**5)బిచ్చాలిః** శ్రీరాయరస్తోత్ర కర్తృవులైన శ్రీఅప్పనాచార్యులు రాయర అంతరంగ భక్తులు. వారు రచించిన ఆస్తోత్రమునకు శ్రీగురురాజువారే బృందావనంలో నుండి అంగీకారం చూయించినారు. తన ప్రియశిష్యుని స్థలం, ప్రకృతిరమ్యమై నయన మనోహరంగా ఉండు మంత్రసిద్ధికి యోగ్యస్థానమైన బాచ్చాల గ్రామంలో శ్రీరాఘవేంద్రులు అనేక సంవత్సరములు తపస్సు చేశారు. వారు తపస్సు చేసిన స్థలానికి జపదకట్టె అని పిలిచేవారు. ఈ క్షేత్రం చాలా పురాతనమైనది. ఇక్కడ శ్రీపాదరాజులు స్థాపించిన ఉగ్రనరసింహ్మా దేవుని సన్నిధానం ఉంది. దీనికి ముందుగా ఇక్కడ వేలాది నాగరాజ ప్రతిమలను చూస్తే ఇది ఒక పెద్ద నాగరాజస్వామి ప్రతీకలను చూస్తే ఇది ఒక పెద్ద నాగక్షేత్రమని ఎలాంటి వారికైనా అర్థమౌతుంది. మంత్రాలయం నుంచి బిచ్చాల గ్రామం 22 కిలోమీటర్ల దూరంలో ఉంది. మంత్రాలయం నుంచి లింగసూగూరు గ్రామం ఇంచుమించుగా 22 కిలోమీటర్ల దూరంలో ఉంది. మంత్రాలయం నుంచి బిచ్చాల గ్రామం ఇంచుమించు 22 కిలోమీటర్లు ఉంటుంది. మంత్రాలయం నుంచి గిల్లెసూగూరు క్యాంపుకు వచ్చి అక్కడి నుంచి బస్సు, జీపు, కారు లేదా ఆటో మూలకంగా బిచ్చాలి యొక్క జపదకట్టెకు భకులు సందర్శనార్థం పోవచ్చు. ఇటీవల ఇక్కడ ధర్మకర్మములను శ్రీఅప్పన్నాచార్యుల వంశస్థులైన బాడద రామాచార్యులు నిర్వహిస్తున్నారు.

**6) ఆదవానిః** ఇక్కడ శ్రీవ్యాసరాయలు ప్రతిష్ట చేసిన ప్రాణప్రతీకములున్నాయి. కొండపైన రణమండల ప్రాణదేవుడు ఆరుబయట ప్రతిష్ట అయ్యాడు. కొండ కింది భాగంలో శ్రీమంగరాయ అన్న పేరుతో ప్రసిద్ధిగాంచిన ప్రాణదేవుని సన్నిధానం ఉంది. ఈమంగరాయని సన్నిధానమందు శ్రీవిజయదాపులు, శ్రీగోపాల దాసులకు దాసదీక్ష ఇచ్చిన స్థలం. ప్రత్యక్షంగా మంగరాయనితో సంభాషన చేసిన అపరోక్షజ్ఞానులైన కూడ్లి ఆర్య శ్రీఅక్షోభ్య తీర్థుల పరంపరలో వచ్చిన అనేకసార్లు తమ సర్వస్వం దానం చేసిన వైరాగ్యశిఖా మణులైన శ్రీరఘుప్రేమతీర్థులవారి బృందావనం కూడా ఇదే ఆదవానిలో రైల్వేస్టేషన్ గేటుదగ్గర ఉంది. మంగరాయుడు, రణమండల ఆంజనేయుడు, రఘుప్రేమతీర్థుల సన్నిధానములు ఇక్కడ చూడ దగినవి.

**7)చిప్పగిరిః** దాసచతుష్టయుల్లో ఒకరైన సాక్షాత్తు పురందరదాసులచే దాస దీక్ష పొందిన భృగురుషి యొక్క అవతారులైన శ్రీవిజయదాసులు తమజీవితం చివరికాలంలో సాధనం చేసిన స్థలం చిప్పగిరి. ఇక్కడ ఉండు బావిలో రోజూ శ్రీవిజయదాసులు స్నానానుష్టాములను చేస్తుండేవారు. ఈ క్షేత్రమున యజమాని మన దేవుడు నీ బావిలో ఉన్నాడు అని చెప్పగా అవాక్కైన పొలం యజమాని అయిన దేవుడుంటే ఆపొలమునే మీకు ధారదత్తం చేస్తానన్నాడు. ఒక మెట్టును తిప్పి చూడగా కనపడిన గోపాలకృష్ణమూర్తితో అవాక్కైన పొలం యజమాని ఆక్షేత్రమును శ్రీవిజయదాసులకు ధారాదత్తం చేశాడు. ఇక్కడ శ్రీకృష్ణుని ఉపాసన చేయుచూ జీవితం చివరిక్షణం గడిపిన శ్రీవిజయ దాసులు హరిధ్యానపరాయణులైరి. ఈ క్షేత్రం మంత్రాలయం నుంచి ఇంచుమించు 80 కిలోమీటర్ల దూరంలో ఉంది. కార్తీక శుద్ధ దశమినాడు భక్త సమూహం శ్రీవిజయదాసుల ఆరాధన అంగరంగ వైభవంగా గొప్పగా ఆచరిస్తారు.

**8)ఉరుకుందుః** ఉరుకుందు ఈరన్న అని ప్రశిద్ధిగాంచిన అశ్వత్థ నరసింహుని సన్నిధానం ఇక్కడ ఉంది. శ్రావణ, కార్తీక మాసాలలో ఇక్కడ విశేష పూజా ఉత్సవాదులు జరుపుతారు. ఆదోని నుంచి ఉరుకుందుకు బస్సుసౌకర్యం ఉంది.

8) చిప్పగిరిః- శ్రీవ్యాసరాజ ప్రతిష్టిత ప్రాణదేవుని స్థలమిది. ఉరుకుంద నుంచి 10 కిలోమీటర్ల దూరంలో ఈక్షేత్రం ఉంది. సాక్షాత్తు వరాలిచ్చు హనుముడని ప్రసిద్ధిగాంచిన ఈగ్రామం చుట్టుపక్కల పలెటూళ్ళ వారు ఇక్కడికి వచ్చి మొక్కులు తీర్చుకుంటారు.

**9)బసవనదొడ్డిః** ఇక్కడ జనమేయరాజు ప్రతిష్ఠాపనం చేసిన ప్రాణదేవుని సన్నిధానం కలదు. ప్రతియేటా కార్తీమాసంలో శుద్ధనవమి నుంచి పున్నమి వరకు ఇక్కడ ప్రాణదేవునికి లక్షతులసీ అర్చన జరుపుతారు.

**10) పాండవగల్లుః** పాండవులు ప్రతిష్టాపనం చేసిన ప్రాణదేవుని సన్నిధానం ఇక్కడ కలదు. ఆదోని నుంచి మంత్రాలయంకు వెళ్ళు దారిలో ఈక్షేత్రం ఉంది.

**11)మానవిః** శ్రీనరసింహోపాసకులైన అణుసుధా అని ఖ్యాతిగాంచిన శ్రీహరికథామృతసారమను గ్రంథమును రచించిన రంగవలిద దాసులని ప్రసిద్ధిగాంచిన శ్రీజగన్నాథదాసుల సన్నిధానం మాన్విలో కలదు. ఇక్కడే హరికథామృతసారమను గ్రంథమును రచించారని ఇతిహాసం నుంచి తెలుస్తున్నది. దాసులున్నపుడు వారు ఆనుకొని కూర్చొని ఉండే స్థంభానికి ఇప్పుడు నిత్యం అలంకారమును, పూజలను జరుపుతున్నారు. మంత్రాలయం నుంచి మానవి 100 కిలోమీటర్ల దూరం ఉంటుంది.

**12)నవబృంధావనంః** శ్రీమద్వాచార్యుల పరంపరలో వచ్చిన శ్రీపద్మనాభాది యతులు సన్నిహితులైన పుణ్యస్థలం. ఇక్కడ 16 బృందావనాలు ఉండేవట. కాలక్రమంగా ప్రవాహంలో కొన్ని బృందావనాలు తేలిపోయి ఉండవచ్చునని కొందరు చరిత్రకారులు సిద్ధపరిచారు. 9 బృందావనాలలో మేము భక్తి చేస్తే నవవిధ భక్తి పరమాత్మునిలో అతిశయముగా పెరిగి మోక్షాది పురుషార్థములు కలుగుటలో సందేహం లేదు. దీనికి కాలాద్రి అని పేరుకూడా ఉంది. ఇది మంత్రాలయం నుండి మానవి మార్గంగా గంగావతికి పోయి ఆమూలకంగా ఆనెగొందికి వచ్చి తర్వాత పడవలో నదిదాటి నవబృందావన గడ్డకు వెళ్ళవలసి ఉంటుంది.

**13)చీకలపర్విః** శ్రీవిజయదాసుల దాసప్ప కూసమ్మలకు ముద్దుబిడ్డ జన్మించింది. చాలా బీదతనం అనుభవించి కష్టం తట్టుకోలేక కాశికిపోయి గంగలో దూకడానికి యోచిస్తుండగా శ్రీపురంధరదాసులవారు అనుగ్రహంచేసి కలలో వ్యాసకాశికి తీసుకుపోయి ఉపదేశం చేసి విజయవిఠలాంకితమును ఇచ్చి అనుగ్రహించగా మహిమోపేతులైన శ్రీవిజయదాసులై వారు పలికినదే వేదమాయెను. మరల చీకలపర్వికి వచ్చి అశ్వత్థనారసింహుని సన్నిధిలో కాశీ నుంచి తెచ్చిన (సానెకల్లు) పెట్టిరి. దానిమీద పెట్టిన బియ్యాన్ని స్వీకరించిన భక్తుల సమస్త వ్యాధులుపలాపంచలై ఆరోగ్యం చేకూరింది. ఇప్పటికీ సానరాతి మీదున్న బియ్యమును అక్కడి అర్చకులు ప్రసాద రూపంలో ఇస్తారు. ఇది ధన్వంతరి వలె సమస్త రోగాలను పరిహరిస్తుంది. ఈ స్థలం మానవి(మాన్వి) నుంచి సుమారు 12 కిలోమీటర్ల దూరంలో ఉంది.

**14)కల్లూరుః** కొల్లాపూర్ మహాలక్ష్మి సాణరాతిమీద ఉద్భవమైన స్థలం కల్లూరు. ప్రతి సంవత్సరం కొల్లాపురం ఉత్సవానికి పోవు ఆచార్యులకు వృద్ధాప్య కారణంగా పోవడం సాధ్యం కానపుడు కలలో దర్శనమిచ్చిన లక్ష్మీదేవి సానరాతిమీద వెలసినానని ఆనతిఇచ్చిందట. ఆదినం నుండి భక్తులు తండోపతండాలుగా వచ్చి మొక్కు పెట్టి ఇష్టార్థం సిద్ధించిన పిదప వచ్చి నైవేధ్యం చేపించే పద్ధతి ఆనవాయితీగా వస్తోందట. ఈస్థలం రాయచూరు నుంచి 25 కిలోమీటర్ల దూరంలో ఉంది.

**15)కొప్పరంః** కృష్ణానది ఒడ్డున రావిచెట్టులో వెలసిన నారపసింహ క్షేత్రమిది. అశ్వత్థవృక్షం శ్రీనారసింహ సాలిగ్రామము బైటకువచ్చి సాక్షాత్తుగా నరహరి ఉండటను బయలు చేసెనట. బహుజాగృత్త స్థలమిది. రాయచూరు నుంచి దేవదుర్గానికి వచ్చాక అక్కడి నుంచి 5 కిలోమీటర్ల దూరంలో కొప్పర క్షేత్రం ఉన్నది. వాహనాలు దేవదుర్గ నుంచి వెళ్ళటం జరుగుతుంది.

**16)మొపరకల్లుః** శ్రీగోపాలదాసులు పుట్టిపెరిగిన స్థలం మొసరకల్లు. రాయచూరు నుంచి అక్కడికి బస్సుసౌకర్యం కలదు.

**17)ముడుమాల, గుడేబల్లూరుః** శ్రీరాయర కంటే మొదటే శ్రీసుధీంద్ర తీర్థుల నుండి సన్యాసం స్వీకరించిన ఆశ్రమజేష్టులైన శ్రీయాదవేంద్రతీర్థులు శ్రీమూలరాముని సేవను కొన్నాళ్ళు చేసి పునః సంస్థానమును శ్రీగురురాజులకే ఇచ్చి విరక్తులైన వీరు కృష్ణాతీరమైన ముడుమాలలో తపశ్చర్యచేస్తూ చివరికి అక్కడే బృందావనస్థులయ్యారు. రాయచూరు నుంచి హైదరాబాదుకు పోయే దారిలో గుడేబళ్ళూరులో దిగి అక్కడ స్వయంవ్యక్త శ్రీశ్రీనివాసదేవుని దర్శనం చేసుకొని అటునుంచి ఆటోలో 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న ముడుమాల దగ్గర కృష్ణాతీరానికి పోయి శ్రీయాదవేంద్రతీర్థుల బృందావనం దర్శించవచ్చు.

**18)జితామిత్రగడ్డెః** శ్రీజితామిత్రతీర్తులు కృష్ణానది నడుమ ఉండే గడ్డలో తపస్సు చేస్తూ మరియూ శిష్యులకు పాఠప్రవచనం చేస్తూ నివసించిరి. ఒకసారి నదికి ప్రవాహం వచ్చినపుడు శిష్యులందరూ ఒడ్డుకు చేరుకొన్నా శ్రీపాదులవారు మాత్రం ప్రవాహనీటి లోనే మునిగి ఒక వారం వరకు తపస్సు చేస్తూ ప్రవాహం తగ్గిన తర్వాత నీటి నుంచి బయటకు వచ్చారట. ఇంకోసారి ప్రవాహం వచ్చినపుడు ఆయన నీటిలోనే అదృశ్యమయ్యారట. శిష్యులందరూ భయపడుతుంటే వారికి కలలో దర్శనమిచ్చి ఇక్కడున్న గోన వృక్షంలో సన్నిహితులై ఉన్నామని శిష్యులకు చెప్పాడట. ఆవృక్షానికి పూజలు చేయమని శిష్యులకు ఆనతి ఇచ్చారట. ఇది కృష్ణా స్టేషన్ నుంచి 7 కిలోమీటర్ల దూరంలో ఉంది. నదిఒడ్డున వెళ్ళితే 6 నుంచి 7 కిలోమీటర్లు దూరం ఉంటుంది.

**19) సంకాపురంః** గోపాలదాసులు 12 సంవత్సరాలు శ్రీప్రాణదేవుని సన్నిధిలో గాయత్రీ మంత్ర పునశ్చరణం చేసి సిద్ధిపొంది త్రికాలజ్ఞానమును పొందిన స్థలం. మంత్రాలయం నుండి యరగేర మూలకంగా ఐజకు పోవుదారిలో ఈక్షేత్రమున్నది.

**20) ఉత్తనూరుః** శ్రీగోపాలదాసులు గురువులైన శ్రీవిజయదాసులతో దీక్షపొంది వారి ఆజ్ఞతో ఉత్తనూరుకు వచ్చి ఇక్కడ శ్రీవేంకటేశ్వర స్వామిని ఉపాసనచేస్తూ తమ శేషజీవితం గడిపారట. ఈ క్షేత్రం కూడా ఐజకు పోవు దారిలో ఉన్నది.

# షటిల్ బ్యాడ్మింటన్ విజేతలకు బహుమతులు ప్రదానం



బ్యాట్మెంటన్ విజేతలతో అతిధులు, నిర్వాహకులు

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నెరవాటి బ్యాట్మెంటన్ అకాడమీ, ఆర్కే బ్యాట్మెంటన్ అకాడమీలలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరాల ముగింపులో భాగంగా జరిగిన సంయుక్త షటిల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు నెరవాటి స్పోర్ట్స్ అకాడమీ లో అందజేయడం జరిగింది.నెరవాటి బ్యాడ్మింటన్ అకాడమీ నిర్వాహకులు డాక్టర్ లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, క్రీడా సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని వివిధ కేటగిరీలలో విజేతలుగా నిలిచినవారికి బహుమతులు,షీల్డ్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ పిజి కళాశాల డైరెక్టర్ హేమంత్ రెడ్డి, నెరవాటి బ్యాడ్మింటన్ అకాడమీ గౌరవ సలహాదారు నాగభూషణం, పారిశ్రామికవేత్త గెలివి శ్రీకాంత్, నెరవాటి అకాడమీ మేనేజర్ శ్రీనివాస్ గుప్తా,కోచ్ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కళలు చాలా అవసరం అన్నారు. తద్వారా విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. విద్యార్థులు క్రీడలలో పాల్గొన్నప్పుడు ఎండార్ఫిన్ అనే రసాయనాలు మెదడులో విడుదలై వారిని ఉత్తేజపరుస్తాయని అన్నారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరిక మానసిక దారుఢ్యం, క్రమశిక్షణ, ఏకాగ్రత పెరుగుతాయని, క్రీడల్లో ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు.ఈకార్యక్రమంలో 200 మంది క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అహోబిలంలోని పోలీస్ పికెట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**గొడవకు గల కారణాలపై విచారణ..**
**గ్రామాల్లో గొడవలు సృష్టించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్య తీసుకుంటామని హెచ్చరిక**



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ఆళ్లగడ్డ సబ్ డివిజన్‌లోని అహోబిలంలో సోమవారం పర్యటించారు. టోల్గేట్ డబ్బులు కలెక్షన్ విషయంలో టిడిపి, వైసిపి పార్టీకి చెందిన వ్యక్తులు గొడవలు చేసుకున్నారని సమాచారం తెలుసుకున్న వెంటనే ఆయన అహోబిలంలో పర్యటించారు.రెండు కుటుంబాల వారితో మాట్లాడి గొడవలకు గల కారణాల గురించి విచారణ చేయడం జరిగింది. అనంతరం రెండు పార్టీలకు చెందిన కుటుంబాల వారితో మాట్లాడుతూ మీరు ఎలాంటి గొడవలకు విభేదాలకు వెళ్లకూడదని, ఒక్కసారి ఏదైనా జరగకూడనివి జరిగి నష్టపోతే కుటుంబం మొత్తం ఇబ్బందుల్లో పడే అవకాశం ఉంటుందని, మీకు ఏదైనా సమస్య ఉంటే పోలీస్ వారిని సంప్రదించాలని లేదా నాకైనా సమాచారం అందించండని,పోలీసు వారు తప్పక న్యాయం చేస్తారని వారికి తెలియజేయడం జరిగింది. అనంతరం అహోబిలంలో ఏర్పాటుచేసిన పోలీసు పికెట్ ను, క్యు ఆర్ టి టీం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి సిబ్బందితో మాట్లాడుతూ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఏ చిన్న సంఘటన జరిగిన వెంటనే సంబందిత అధికారులకు సమాచారం అందించాలని పలు సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు జిల్లా స్పెషల్ బ్రాంచ్‌డిఎస్పి సంతోష్,ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, ఆళ్లగడ్డ టౌన్ డిఎస్పి షర్ఫుద్దీన్ , ఆళ్లగడ్డ రూరల్ ఇన్స్పెక్టర్ హనుమంత్ నాయక్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం , ఆళ్లగడ్డ రూరల్ ఎస్సై నరసింహులు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టండి


టిడిపి నాయకుడు విజయ్ కుమార్

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** వర్షాకాలం ప్రారంభమైనందున పెద్దకడుబూరు మండలంలోని అనేక గ్రామాలలో పారిశుధ్యం పూర్తిగా లోపించినందున వెంటనే పారిశుధ్యం పనులు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకుడు నల్లమల విజయ్ కుమార్ ఎంపిడిఓ. అలాగే ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శలను కోరినట్లు అయన తెలిపారు. సోమవారం పెద్దకడుబూరు గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రమైన పెద్ద కడుబూరు గ్రామంలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింద న్నారు. అలాగే దోమలనివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. అధేవిధంగా అనేక గ్రామాల్లో తాగునీరు. రోడ్లు సమస్య తీవ్రంగా ఉందని అందువల్ల అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే ప్రజల యొక్క సమస్యలను మీ దృష్టికితెచ్చిన వెంటనే అధికారులు స్పందించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఆయన తెలిపారు. అలాగే ఈనెల 13వతేదిన పాఠశాలలు పున:ప్రారంభం అవుతున్నాందున ప్రతివిధ్యార్థులకు పాఠ్య పుస్తకాలు సకాలంలో అందేలా చూడాలని మండల విద్యాశాఖాధికారులను ఆయన కోరారు.

## ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 64వ జన్మదిన వేడుకలను సోమవారం ప్యాపిలి పట్టణంలో బాలకృష్ణ అభిమానులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి, బాలకృష్ణకు జన్మదిన శుబాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ అభిమానులు చెన్నయ్య, రామయ్య, వెంకటేష్, లక్ష్మన్న, సురేష్, రమణ, మనోజ్, అభిమానులు పాల్గొన్నారు.



# ఇంటింటి ధర్మ ప్రచారం ప్రతి గ్రామంలో నిర్వహించాలి


సమావేశమైన సమరసతా సేవ ఫౌండేషన్ వారు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఈనెల 10 నుండి 25వ తేదీ వరకు మండలంలోని ప్రతి గ్రామంలో ఇంటింటికి ధర్మ ప్రచారం నిర్వహించాలని సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా ధర్మ ప్రచారక్ దాసరి శ్రీనివాసులు, జిల్లా పరియోజన ప్రముఖ్ సోముల శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో సోమవారం సమరసత సేవా ఫౌండేషన్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన దాసరి శ్రీనివాసులు, సోముల శ్రీనివాసరెడ్డి లు మాట్లాడుతూ ఏకాదశికి నగర సంకీర్తన,పౌర్ణమికి సామూహిక హారతులు, వారం వారం భజనలు అన్ని గ్రామాలలో జరుపుకోవాలని తెలియజేశారు.ముఖ్యంగా ఈ నెలలో 10 వ తేదీ నుండి 25.వ తేదీ వరకు (16 వ విడత ) ఇంటింటికి ధర్మ ప్రచారం మండలం లోని అన్ని గ్రామాలలో జరగాలని, గ్రామ దార్మిక సమితి ఆధారంగా ప్రతి గ్రామం లొ కనీసం 100 ఇళ్లయినా ఇంటింటి ధర్మ ప్రచారం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఖండ ధర్మ ప్రచారక్ నరసింహారావు, మండల కమిటీ సభ్యులు, గ్రామ కన్వీనర్లు, సహకన్వీనర్లు సుబ్బరాయుడు, సుబ్బయ్య, సుభాష్ రెడ్డి,రామానాయుడు, పూజారి వెంకటరమణ, నారాయణరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, ఓబులేసు, హరి నరసింహ, దస్తగిరి రెడ్డి, శివారెడ్డి, నాగరాజు,ఎన్.నరసింహుడు, రమణయ్య, రామాలయం పూజారి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# 16వ విడత ఇంటింటి ధర్మ ప్రచార కరపత్ర ఆవిష్కరణ

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రి లో స్థానిక శివరామనంద ఆశ్రమం నందు పూజ శ్రీ అభినవ శంకరానంద స్వామి సమరసిత సేవా ఫౌండేషన్ 16వ విడత ధర్మ ప్రచార కరపత్రాలను సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా సహాకన్వీనర్ నాగరాజు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ అందరూ భక్తి మార్గంలో నడిచి సేవా గుణం కలిగి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. పిల్లలకు చిన్ననాటి నుండే భారతీయ సంస్కృతి పెద్దల పట్ల గౌరవం దైవచింతన లాంటి మంచి విషయాలు తెలియజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పురోహితులు నరసింహ శాస్త్రి సమరసిత సేవా ఫౌండేషన్ మండల సంయోజక్ వీరం రెడ్డి భాస్కర్ రెడ్డి, ఆళ్లగడ్డ సబ్ డివిజన్ ధర్మ ప్రచార నరసింహారావు, ఉపాధ్యాయులు శివశంకర్, రవీంద్రా రెడ్డి, దస్తగిరి, శంకర్ సుబ్బారావు, బద్రి నారాయణ, శంకరాచారి, సురేష్ అప్ప, లింగమయ్య, గుత్తి ప్రసాదు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.


కరపత్రం ఆవిష్కరిస్తున్న దృశ్యం

# జనసేన కార్యాలయంలో బాలయ్య జన్మదిన వేడుకలు



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం నందు సినీ నటుడు, ఎంఎల్ఏ నందమూరి బాలకృష్ణ జన్మ దిన వేడుకలు ఘనంగా జరిగాయి.సోమవారం బాలయ్య జన్మదినోత్సవం సందర్భంగా ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి, యువ నాయకులు ఇరిగెల భరత్ కుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి బర్తే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ టౌన్ ఇంచార్జ్ ఎమ్మెస్ మహబూబ్ హుస్సేన్ ,సజ్జల నాగేంద్ర ,రంగస్వామి, బాబు, చైతన్య, కోటి, తాలూకా ఎస్సీ సెల్ నాయకులు డాలు రత్నమయ్య, మిద్దె రామపుల్లయ్య మరియు జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాలి: ఏపీటీఎఫ్

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** సంస్కరణల పేరుతో గత ప్రభుత్వం విద్యారంగంలో చేపట్టిన మార్పుల వల్ల కలిగిన నష్టాలను సరిదిద్ది విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాలని ఏపీటీఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.మాధవస్వామి, నగిరి. శ్రీనివాసులు, రాష్ట్ర అకడమిక్ కమిటీ సభ్యులు కె.సాంబశివుడు త్వరలో ఏర్పడబోయేనూతన ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం స్థానిక ఏపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా అధికారం చేపట్టబోయే ఎన్డీఏ ప్రభుత్వానికి ఏపీటీఎఫ్ జిల్లా శాఖ పక్షాన అభినందనలు తెలుపుతూ, విద్యాభివృద్ధికి ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి ఏపీటీఎఫ్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని వారు తెలిపారు. నూతన ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 28 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసే విధంగా మెగా డీఎస్సీ ప్రకటిస్తూ మొదటి సంతకం చేయాలని అలాగే 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనం చేసిన జీవో నెంబర్ 117నుతక్షణమే రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.గత ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసినకారణంగా రాష్ట్రంలో పదివేల ప్రాథమిక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారిపోయినాయని, ప్రాథమిక విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైనదని, విద్య హక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. విద్యార్థులు తమకు నచ్చిన మీడియంలో చదువుకోవడానికి ప్రతి పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం తో పాటు సమాంతరంగా మాతృభాషలో కూడా విద్యా బోధన కొనసాగించాలని, అలాగే రాష్ట్రమంతటా అన్ని పాఠశాలలో ఒకే రకమైన సిలబస్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వారు నూతన ప్రభుత్వానికి సూచించారు. ఉపాధ్యాయుల బోధనకు ఆటంకంగా మారిన వివిధ రకాల యాప్ లను రద్దుచేసి, ఉపాధ్యాయులను కేవలం బోధనకు మాత్రమే పరిమితం చేయాలని అలాగే అమ్మ ఒడి పథకం కేవలం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మాత్రమే వర్తింప చేయాలని వారు కోరారు. సిపిఎస్ , జిపిఎస్ లను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడానికి తగు చర్యలు తీసుకోవాలని అలాగే విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఉపాధ్యాయుల, విద్యాధికారుల పట్ల వ్యవహరించిన తీరుపై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.గత ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగులను వేధింపులకు గురిచేసిందని, వారిని ఆర్థికంగా దెబ్బతీసిందని, ఐదు సంవత్సరాల కాలంలో ఉపాధ్యాయ నియామకాలు చేపట్టకుండా ఉపాధ్యాయులపై అదనపు భారం మోపి హింసించడం వల్ల వారి ఆగ్రహానికి గురై తగిన మూల్యం చెల్లించుకుందని, ఉపాధ్యాయ, ఉద్యోగులను ఇబ్బంది పెట్టే ఏ ప్రభుత్వమైనా వారి ఆగ్రహానికి గురై పతనం కాక తప్పదని వారన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కార్యదర్శి మల్లెల పుల్లయ్య,జిల్లాకార్యదర్శులు ఆవుల మునిస్వామి, మానపాటి రవి,ఎం.పవన్‌కుమార్,నగిరి. వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిలర్లు టి.గోపాల్‌రావు, ఆర్. జయరాం, ఎస్. మహబూబ్‌బాషా, జిల్లానాయకులు ఎం. నరసింహులు, ఎన్.సి.హెచ్.మద్దిలేటి,ఎం.ప్రతాపరెడ్డి,ఎల్. బాలస్వామి, ఎస్. రమణ యాదవ్, పి. రమేష్, షేక్ ఖాసిం సాహెబ్, జి. రామాంజనేయులు, వి. సుబ్బరాయుడు, జె. వెంకట కృష్ణుడు, జె. వై. కృష్ణమూర్తి బి. వెంకటరమణ ఎస్. బాల వెంకటేశ్వర్లు కె. వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి నగిరి. శ్రీనివాసులు

సూర్య

మంగళవారం | 11 జూన్ 2024

# చేయూత సొమ్ము చేజారినట్లేనా...

- కొంతమంది లబ్ధిదారులకు జమ కాకపోవడంతో ఆందోళన
- మండల వ్యాప్తంగా 30 శాతం లబ్ధిదారులకు మాత్రమే జమ అయినట్లు సమాచారం
- టీడీపీ ప్రభుత్వం అయిన జమ చేస్తుందనే ఆశలో లబ్ధిదారులు



**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** గత వైసీపీ ప్రభుత్వంలో వైఎస్సార్ చేయూత పేరుతో మహిళలకు 18750 రూపాయలు ఇచ్చి అండగా నిలబడింది. ఈ సంవత్సరం ఎన్నికల కారణంగా వైఎస్సార్ చేయూత మార్చిలో బటన్ నొక్కి అప్పటి ముఖ్యమంత్రి నిధులు విడుదల చేసిన ఇప్పటికీ జమా కాకపోవడంతో లబ్ధిదారులలో ఆందోళన మొదలైంది. మే 13 వ తేది నుండి హైకోర్టు పర్మిషన్ ద్వారా నిధులు విడుదల చేసిన మహిళలకు మండల వాప్తంగా 30% కూడా జమా కాకపోవడం విశేషం. మహిళాసాధికారత కల్పించడమే లక్ష్యంగా 45 నుంచి 60 ఏండ్ల వయస్సు ఉన్న మహిళలకు లబ్ది చేకూరేలా ఈ పథకాన్ని రూపొందించారు. 5వ సంతవత్సరం నిధుల విడుదల జాప్యంతో పాటు ప్రభుత్వం మారడంతో లబ్ది చేకూరే విషయంలో లబ్దిదారులలో కలవరం మొదలైంది. బండిఆత్మకూరు మండల వ్యాప్తంగా దాదాపు 2700 మంది చేయూత లబ్దిదారులు ఉండగా కేవలం 700ల లోపు మహిళల అకౌంట్లకే పథకం నిధులు జమా అయినట్లు తెలియడంతో లబ్ది పొందని మహిళలు తమ చేత సొమ్ము చేజారినట్లేనా అనే సందిగ్దంలో పడినారు. అత్యధిక స్థానాల్లో గెలుపొంది ప్రభుత్వం ఏర్పాటు చేసిన కూటమి నాయకులైన చేయూత నిధులు లబ్దిదారుల అకౌంట్లో జమ చేస్తారనే కొండంత ఆశలో మహిళలు ఉన్నారు.

## ఆర్యవైశ్యులకు మంత్రి పదవి ఇవ్వాలి

- రాష్ట్ర వ్యాప్తంగా వినతుల వెల్లువ
- నూతన ఎమ్మెల్యేను కలిసిన కర్నూలు జిల్లా ఆర్యవైశ్య కార్యదర్శి హెచ్.రాఘవేంద్రశెట్టి



కర్నూలు నూతన ఎమ్మెల్యే భరత్‌ను కలిసిన జిల్లా ఆర్యవైశ్య కార్యదర్శి హెచ్.రాఘవేంద్రశెట్టి



కర్నూలు ఎమ్మెల్యే టి.జి.భరత్

**కౌతాళం, మేజర్‌న్యూస్:** కర్నూలు నూతన ఎమ్మెల్యే టి.జి.భరత్‌ను కర్నూలు జిల్లా ఆర్యవైశ్య కార్యదర్శి హెచ్.రాఘవేంద్రశెట్టి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య కార్యదర్శి హెచ్.రాఘవేంద్రశెట్టి మాట్లాడుతూ ఎన్‌డీఏ కూటమి గెలుపులో కీలక పాత్ర పోసించిన ఆర్యవైశ్య ఎమ్మెల్యేలకు రాష్ట్ర మంత్రివర్గంలో మంత్రి పదవి ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా ఆర్యవైశ్యులు సీఎం చంద్రబాబునాయుడికి విజ్ఞప్తి చేస్తున్నారన్నారు. కర్నూలు నుంచి టి.జి.భరత్, జగ్గయ్యపేట నుంచి శ్రీరామ్తాతయ్యలు టీడీపీ పార్టీ నుంచి గెలుపొందారన్నారు. ఈనెల 12వ తేదీన ముఖ్యమంత్రి, మంత్రులు ప్రమాణస్వీకారం చేయబోతున్నారని, ఈ మంత్రివర్గంలో ఆర్యవైశ్యులకు చోటు కల్పించాలని, 26 జిల్లాల్లో ఆర్యవైశ్యులు ముక్తకంఠంతో కోరుతున్నారన్నారు. 90 శాతంకు పైగా ఆర్యవైశ్యులు ఓట్లు కూటమికి వేసి గణనీయంగా మద్దతు తెలిపిన విషయాన్ని గుర్తించాలని కోరారు.

### సీఎం చంద్రబాబును కలిసిన

## పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితరెడ్డి, గౌరు వెంకటరెడ్డి



**కల్లూరు, మేజర్‌న్యూస్:** పాణ్యం నియోజకవర్గంలో అఖండ మెజార్టీతో ఉమ్మడి కూటమి టీడీపీ ఎమ్మెల్యే గా గెలుపొందిన గౌరు చరిత రెడ్డి మరియు టీడీపీ సీనియర్ నాయకులు నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గౌరు వెంకటరెడ్డి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య సోమవారం విజయవాడ లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ని మర్యాద పూర్వకంగా కలిశారు.

## శ్రీశైలంలో బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ప్రత్యేక పూజలు



**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లనను రాయలసీమ ఉద్యమ నేత బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.తన తనయ నంద్యాల పార్లమెంటు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భారీ మెజార్టీతో గెలవడంతో ఆయన స్వామి అమ్మవార్లకు పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం వేద పండితులు ఆశీర్వచనలు అందించి శేష వస్త్రం,లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు.ఈ సందర్భంగా శ్రీశైల నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి రౌతు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు జనసైనికులు బైరెడ్డిని కలిసి శాలువాతో సన్మానించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేశారు.



రాజీనామా చేసిన ఛైర్మెన్, డైరెక్టర్

### సొసైటీ ఛైర్మెన్ డైరెక్టర్

## పదవులకు రాజీనామా...

**గడివేముల, మేజర్‌న్యూస్ :** గడివేముల సొసైటీ ఛైర్మెన్, డైరెక్టర్ పదవులకు సోమవారం నాడు స్వచ్ఛంధంగా రాజీనామా చేశారు. సొసైటీ ఛైర్మెన్ పోగుల చంద్రశేఖర్‌రెడ్డి, డైరెక్టర్లు నంద్యాల వెంకటేశ్వర్లు, ఒండుట్ల రవీంద్రారెడ్డి తమ రాజీనామాను సీఈవో ఆదినారాయణకు సమర్పించారు.

## లోకేష్‌ను కలిసిన రాగిరి



నారాలోకేష్‌లో రాగిరి చంద్రప్ప

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప సోమవారం విజయవాడలో కలిశారు. సార్వత్రిక ఎన్నికల్లో గెలిచిన నారాలోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్రంలో ఏర్పాటు కానున్న మంత్రి వర్గంలో ఇద్దరు గిరిజన నేతలకు మంత్రి పదవులు ఇవ్వాలని లోకేష్‌ను కోరారు. గత ప్రభుత్వం గిరిజనుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. గిరిజనులను మంత్రి పదవి ఇవ్వడం గిరిజనుల సంక్షేమానికి ఎంతో దోహదపడుతుందన్నారు. సకల సదుపాయాలతో గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని నారాలోకేష్‌ను కోరారు.

## మల్లన్నను దర్శించుకున్న అరుణ



**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ అఖండ విజయం సాధించడంతో పాటు అధినేత పవన్ కళ్యాణకు భారీ మెజారిటీ రావడంతో ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ సోమవారం శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఆ పార్టీ శ్రీశైల నియోజకవర్గ ఇన్చార్జ్ రౌతు అశోక్ కుమార్,పలువురు జన సైనికులు ఆమెను కలిసి శాలువాతో సన్మానించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేశారు.

# శ్రీశైలంలో భక్తుల రద్దీ







**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** ద్వాదశ జ్యోతిర్లింగం,అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన శ్రీశైలంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది.శివుడికి అత్యంత ప్రీతికరమైన సోమవారం కావడంతో రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు పలు రాష్ట్రాల భక్తులు అధిక సంఖ్యలో స్వామి, అమ్మవార్లను దర్శించుకోవడానికి తరలి వచ్చారు.మరో రెండు రోజుల్లో వేసవి సెలవులు ముగియనున్న నేపథ్యంలో శ్రీశైలంలో భక్తుల రద్దీ పెరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం అన్ని ముందస్తు చర్యలు చేపట్టింది.

### టీజీ భరత్‌కు మంత్రి పదవి రావాలని

## భగవంతుడిని ప్రార్థిస్తాం



టీజీ వెంకటేష్, టీజీ భరత్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** టీజీ భరత్‌ను మంత్రి పదవి రావాలని భగవంతుడిని ప్రార్థిస్తామని సిస్టర్ దీప్తి అన్నారు. గత 23ఏళ్లుగా హెచ్ఐవి ఎయిడ్స్, లెప్రసీ రోగులకు రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, కర్నూలు ఎమ్మెల్యే టీజీ భరత్‌లు ఆర్థికంగా, మౌలిక సదుపాయాలు అందిస్తూ వచ్చారు. టీజీ భరత్ ఎమ్మెల్యే కావడంతో ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట మాజీ కార్పొరేటర్ సురేంద్ర, హెచ్ఐవి విద్యార్థులు ఉన్నారు.